# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 07 ఫిబ్రవరి 2024 | పేజీలు 13




- రూ.కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి రెక్కలు
- అమ్మింది టిడిపి కొనింది వైసీపీల అనుచరులే...
- ఇది కూడేరు పరిధిలోని 555 సర్వే నంబర్‌లో భూ మాయ

# భూ చెట్టపట్టాల్!

**కొనేది వైఎస్ఆర్సిపి.. అమ్మేది టిడిపి..!!**

ఇదేందయ్యా ఇది విడ్డూరంగా ఉంది అని మీరు భావించవచ్చు. కానీ బయట ప్రపంచానికి వారు కేవలం రాజకీయ ప్రత్యర్థుల మాత్రమే అనే వాస్తవాన్ని ప్రతి ఓటరు ప్రతి సామాన్య మానవుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కూడేరు మండల పరిధిలోని సర్వే నంబర్ 555లో అమ్మిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ నాయకుడు కాగా కొనిన వ్యక్తి ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. వారిదేముంది పంచుకుంటే పోతుంది అనే భావన వారిలో ఏళ్ల తరబడి నుంచి కొనసాగుతోంది. కేవలం ప్రజలను ఓటర్లను మభ్యపెట్టడమే వారి ప్రధాన లక్ష్యం అనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి.

**రిజిస్టర్ హెూల్డర్‌లో పేరు ఒకరిది.. అమ్మేది మరొకరు..**

555 సర్వే నెంబర్ లో 13.87 ఎకరాల భూమి సుబ్బన్న కుమారుడు జాలి నాగప్ప పేరుతో రిజిస్టర్ హెూల్డర్ రికార్డులో ఉంది. నాగప్ప నారాయణప్పలు ఇద్దరు అన్నదమ్ములు

మిగతా 02 ▸▸

అనంతపురం, మేజర్ న్యూస్ :

**భూమి మాయ చేసి దొరికిన కాడికి దోచేయడంలో కూడేరు మండల రెవెన్యూ అధికారులకు వెన్నతో పెట్టిన విద్య. ఇటీవల కాలంలో భారీ ఎత్తున చర్చనీయాంశంగా మారిన 555 సర్వే నంబర్లు ఎలాంటి లావాదేవీలు లేకున్నా కొత్త ముఖాలకు కొత్త కొత్త పేర్లతో యథేచ్ఛగా లావాదేవీలను నడిపి అమ్మకానికి పెట్టేశారు. అసలు వారసులు ఎవరో తెలియకుండానే ముక్కు ముఖం తెలియని వారిని ఇందులో వారే ప్రముఖులని సృష్టించి వాటికి సంబంధించిన దస్తావేజులలో కూడా ఎలాంటి ఆనవాళ్లు లేకుండా ఎలాంటి ఎన్ఓసీలు లేకపోయినా వాటిని అన్ని కోట్ల రూపాయలను దండుకుంటున్నారు.**



# చిట్టా విప్పితే మన పరిస్థితి ఏమిటి?

- అవినీతి రెవిన్యూ సిబ్బందిలో మొదలైన దడ
- తహశీల్దార్, వీఆర్ఓల సస్పెన్షన్‌తో అలజడి
- తమ అవినీతి బయటపడకుండా చూడాలని పైరవీలు
- తానున్నానంటూ చక్రం తిప్పుతున్న కలెక్టరేట్లోని ఓ అధికారి

ధర్మవరం మేజర్ న్యూస్ : ఇన్నాళ్లు తెలిసో తెలియకో భారీగా అవినీతికి పాల్పడ్డాం. బాగా డబ్బులు పోగు చేసుకున్నాం. జిల్లా ఉన్నతాధికారి సీరియస్‌గా తీసుకుంటున్నారు. మన విషయం బయట పడితే మనం కూడా సస్పెండ్ అయిన తహసిల్దార్, విఆర్వోల దారిలో పోవాల్సిందేనేమో.. అంటూ కొందరు రెవిన్యూ సిబ్బందిలో ఆందోళన మొదలైంది. భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్టు ఫిర్యాదులు అందడంతో బత్తలపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తూ ధర్మవరం ఇన్చార్జ్ తహసీల్దార్‌గా విదులు నిర్వహిస్తున్న యుగేశ్వరిదేవి. ధర్మవరం రెవిన్యూలో పనిచేస్తున్న వెంకటరామి రెడ్డి, నజీర్, వీఆర్ ఏ.నారాయణస్వామిలను జిల్లా కలెక్టర్ సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే.ఇంకా ఈ అవినీతిలో ఎవరెవరు ఉన్నారన్న విషయాన్ని కూడా జిల్లా ఉన్నతాధికారులు ఆరాతీస్తున్నారు. ఆ ప్రజాప్రతినిధి అడుగులకు మడుగులు ఒత్తుతున్న రెవిన్యూ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అనర్హులకుమేలు

మిగతా 04 ▸▸




# మాయల మరారీ

03 పేజీలో

- పార్టీ ఏదైనా అధికారం చెంతన వక్ర పనులు
- ప్రశ్నించిన, అడ్డొచ్చినా అంతకుమించి దాడులు
- ఆయన పేరు చెబితే అధికారులు హడల్...
- ధనమున్న అమాయకులే టార్గెట్ గా హద్దు మీరిన ఆర్థిక నేరాలు
- పలుసార్లు దేహశుద్ధి జరిగిన ఆగని అక్రమాలు

అనంతపురం మేజర్ న్యూస్:

**మంత్రగాడా... మజాకా.. పాలమ్మిన వ్యక్తి కోట్లకు పడగెత్తాడు. నయవంచనలో ఆరితేరి ఆ మండలంలో అతగాడు చెప్పిందే వేదంగా మార్చుకున్నాడు. అక్రమంగా వచ్చిన సొమ్ముతో సైన్యంలా ఓ తొట్టి గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకొని అడ్డొచ్చిన వారిపై బెదిరింపులు అంతకుమించి దాడులే. ప్రశ్నించే వారు లేకపోవడంతో ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఏ ఎండకు ఆ గొడుగు అన్నట్లుగా అధికారం ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షం అవుతూ పాపాల పాపారాయుడుగా అవతారం ఎత్తాడు. స్థానికంగా ఉన్న ఉన్నతాధికారులు సైతం ఆయన అంటే హడలెత్తే పరిస్థితి అక్కడ దాపరించింది.**

**మరిన్ని వివరాలు పరిశీలిస్తే...**

కాయకష్టం చేసి..రూపాయి రూపాయి.. పోగుజేసుకొని కుటుంబాలను నెట్టు కొసుకొస్తున్న అమాయకులను చూస్తే ఆ దుర్మార్గునికి సరదా.. ఎవరూ ప్రశ్నిస్తారో చేసిన తప్పులకు ఎవరెవరు సహకరించరో అలాంటి వారిని ముందే పసిగడుతాడు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆయన పనులు మాత్రం ఆఘమేఘాలపై జరిగిపోతుంటాయి. పలు పనుల్లో సంబంధం లేనప్పటికీ ఆయన కనుసన్నల్లోనే జరగాలనే హుకుం జారీ చేస్తుంటాడట.

## ఎన్నికల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

02

- జిల్లాలో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థని సమర్థవంతంగా అమలు చేయాలి
- డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి
- జిల్లాలో 24 చెక్ పోస్ట్ లు, 6 డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు

## ఎర్రచందనం స్మగ్లర్ల బరితెగింపు!!

**స్మగ్లింగ్‌ను ఎదిరిస్తే ఖతం కావాల్సిందేనా?**

**తమ అక్రమ వ్యాపారానికి అడ్డొచ్చాడని కానిస్టేబుల్ ను చంపిన స్మగ్లర్లు**

ధర్మవరం మేజర్ న్యూస్: ఎర్రచందనం స్మగ్లర్లకు తమ అక్రమ వ్యాపారానికి అడ్డొచ్చిన ఎవరినీ వదలడంలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎర్రచందనం స్మగ్లర్లు పెట్రేగిపోతున్నారు. తమ అక్రమ

03



## మన జీవితాలు మారాలంటే చంద్రబాబు రావాలి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం అధికారంలోకి వస్తే మనం ఏం చేస్తాం ఏం చేయాలని ఉద్దేశంతో పని చేయకపోతే మమ్ములను నిలదీయండి అనే ఉద్దేశంతోనే బాబు షూటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలకు ప్రతి గ్రామాన తెలియజేయాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జితేందర్ గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ఏడవ ఎనిమిదో వార్డులలో ఉప్పర రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడమే కాక మనము మన కుటుంబాలు అందరి జీవితాలు బాగుపడాలంటే 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మనం బాగుపడటం ఖాయం అందుకోసమే చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఉచిత శిలీలలు ఉచిత బస్సు ప్రయాణం నిరుద్యోగ సమస్య లేకుండా ఉద్యోగాలు రైతులకు ఉపయోగపడే పథకాలు ప్రవేశపెట్టి మేము పనిచేయకపోతే మమ్మల్ని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టారు. మనమందరం కలిసికట్టుగా పని చేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేస్తే మనమందరం సుఖ పెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, బొమ్మ మోహన్, గంప మల్లయ్య, దాదు, నిరంజన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బోలికొండ రంగనాథస్వామి ఆలయ ధర్మకర్తల నియామకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈఓ వి దేవదాసు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈఓ దేవదాసు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల నియామకం కోసం దేవదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆసక్తి ఉన్న వారు 20 రోజులు లోపు దేవదాయ శాఖ శ్రీయుత ఉప కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలయ సిబ్బంది రామకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**ఒకరి అరెస్టు...బంగారు గొలుసు, ఇత్తడి గాజు, ఉంగరము మరియు సెల్ఫోను స్వాధీనం : వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్:** నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వెంకటరమణ ఈనెల 3 వ తేదీ నార్పల పోలీసు స్టేషన్ కు వెళ్లాడు. తన చెల్లెలయిన లక్ష్మీనారాయణమ్మ బండ్లపల్లి పప్పూరు గ్రామంలో ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి కనిపించడం లేదని చెబుతుండగానే... బండ్లపల్లి పప్పూరు గ్రామం నుండి లక్ష్మీనారాయణమ్మను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి అరటి తోటలో పూడ్చిపెట్టినట్టు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు సదరు అరటి తోటలోకి వెళ్లి శవాన్ని వెలికి తీసి పరిశీలించగా లక్ష్మీనారాయణమ్మగా బంధువులు గుర్తించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన లక్ష్మీనారాయణమ్మ చింతకాయల కోసం రామ నాయుడు అరటి తోటపక్కన ఉన్న చింత చెట్టు దగ్గరికి వెళ్లిందని... గుర్తు తెలియని దుండగులు హత్య చేసి అరటి తోటలో పూడ్చిపెట్టి వెళ్లి ఉండవచ్చని వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్పల పోలీస్ స్టేషన్లో హత్య కేసుగా నమోదు చేశారు

**ఛేదింపు ఇలా :** జిల్లా అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో అనంతపురం రూరల్ డిఎస్పి బి. వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో శింగనమల సిఐ వి శ్రీధర్, బుక్కరాయసముద్రం సీఐ వెంకటేశ్వర్లు, నార్పల ఎస్సై ఎన్ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ హత్య కేసును మూడు రోజుల్లోనే చేదించి నిందితుడిని బండ్లపల్లి పప్పూరు గ్రామంలో అరెస్టు చేశారు.

**నేపథ్యం:** ప్రస్తుతం అరెస్టయిన చల్లా నరేంద్ర బీకాం చదివి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో అతను షేర్ మార్కెట్లో వ్యాపారం చేసి పెద్ద మొత్తంలో డబ్బులు నష్టపోయాడు. దీనికోసం సుమారు 5 లక్షల వరకు వ్యక్తిగతంగా అప్పులు చేశాడు. ఈ మొత్తాన్ని ఏ విధంగా సంపాదించాలి, ఏదైనా నేరం చేయాలి అని ఆలోచిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి ఒకటో తారీఖున నరేంద్ర అరటి తోటలోకి చనిపోయిన వ్యక్తి లక్ష్మీనారాయణమ్మ చింతకాయలు ఏరుకోవడానికి వెళ్లింది. ఆ సమయంలో చుట్టుప్రక్కల ఎవరూ లేనిది గమనించిన నరేంద్ర ఆమె మెడలో ధరించిన బంగారు గొలుసును లాగడానికి ప్రయత్నం చేశాడు. ఆసందర్భంగా ఆమె గట్టిగా కేకలు వేయగా చల్లా నరేంద్ర అందుబాటులో ఉన్న పదునైన రాయిని తీసుకొని ఆమె తలపై బలంగా కొట్టి ఆమెను చంపాడు. ఆమె ధరించిన బంగారు గొలుసు, ఇత్తడి ఉంగరము, ఇత్తడి గాజు మరియు సెల్ ఫోను తీసుకొని ఎటువంటి ఆధారాలు లేకుండా చేయాలని ఉద్దేశంతో చనిపోయిన మహిళ మృతదేహాన్ని సుమారు 2 అడుగుల లోతు గుంత తీసి కప్పి పెట్టాడు. **జిల్లా ఎస్పీ అభినందన :** ఎలాంటి ఆధారాలు లేని ఈ హత్య కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన అనంతపురం రూరల్ డిఎస్పి బి.వెంకట శివారెడ్డిని, శింగనమల సీఐ శ్రీధర్, బుక్కరాయ సముద్రం వెంకటేశ్వర్లు, నార్పల ఎస్సై రాజశేఖర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

# భూ చెట్టపట్టాల్!

**మొదటి పేజీ తరువాయి**

భాగ పరిష్కారాలు చేసుకున్నారు. వీరిది అరవకూరు అని అప్పట్లో అనుకున్నారు. వీళ్ళ నుంచి ఎలాంటి క్రయవిక్రయాలు జరిగిందే లేదు. ప్రస్తుతం వారి వంశీకులు కూడా ఎవ్వరూ అరవకూరులో లేరనేది జగమెరిగిన సత్యం. దీన్ని ఆసరాగా చేసుకొని 1985లో అనంతపురం మూడవ రోడ్డుకు చెందిన మల్లెల కాటమయ్య, లక్ష్మన్న అనే వీరిది వడ్డే కులం. వీరు బాలమ్మ సాంబశివాచారి అనే వారికి ఆ భూమిని అమ్మారు. ఆ భూమి వీరికి ఎలా సంక్రమించింది ఏమిటా కథ అనేది మాత్రం రికార్డులలో ఎటువంటి ఆధారాలు కూడా లేకుండా వీరు మధ్యవర్తిత్వంతో ఆ భూమిని అమ్మేశారు. అమ్మినవారికి ఈ భూమి ఎలా సంక్రమించిందో కనీసమైన ఆనవాళ్లు కూడా లేవు. జాలి కులస్తులు మాల ఎస్సీ కులంలో ఉన్నారని వినికిడి. దీన్ని ఆధారంగా చేసుకుని జానకి బదులు దాలి అనే పేరు మార్చి 2012లో 4.87 ఎకరాల భూమిని రిజిస్టర్ చేసుకున్నారు. రిజిస్టర్ సమయంలో తప్పనిసరిగా కులాన్ని నమోదు చేయాల్సి ఉంది. అయితే ఇక్కడ ఉద్యోగుల పనితీరు అత్యంత కీలకంగా వ్యవహరించి కులాన్ని నమోదు చేయకుండా కళ్ళు మూసుకొని రిజిస్టర్ డాక్యుమెంట్ చేసేసారు. దీనికి సంబంధించి కూడా ఎలాంటి లింకు డాక్యుమెంట్ లేకుండా ఇష్టానుసారంగా ఈ మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దారు.

**నకిలీ వంశవృక్షాన్ని సృష్టించి...**

జిల్లాలోని కూడేరు మండలంలో ఎలాంటి భూమి నైనా ఎంతటి తకరారు నైనా వారు సులభంగా రికార్డులను మార్చేసి దానిని అమ్మేసే వ్యవహారంలో సిద్ధహస్తులుగా ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతాలను సాధించారు. 555 సర్వే నెంబర్ లో ఎలాంటి వంశవృక్షం లేకపోయినా దానికి సంబంధించి రికార్డులను పేర్లను వారి కులాలను వారి ఇంటి పేర్లను మార్చి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించిన ఘనత ఆ అధికార యంత్రాంగం కే దక్కుతుంది. రాజకీయ నాయకుల అండదండలు వారి పలుకుబడి నేపథ్యంలోనే ఈ మొత్తం వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా తీర్చిదిద్దినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. రాజమౌళి తన సినిమాకు ఏ విధంగానైతే భారీ సెట్లను వేస్తారో అదే వ్యవహారంగా ఇక్కడ అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నలలో మొత్తం వ్యవహారాన్ని తీర్చిదిద్దారు. అదే నియోజకవర్గానికి చెందిన ఓ యువ నాయకుడు మొత్తం చక్రం తిప్పి దాన్ని అమ్మకానికి పెట్టినట్లు పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. ఆ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి క్రయవిక్రయాలు ఇతర వ్యవహారాలకు సంబంధించిన డాక్యుమెంట్లను సృష్టించడంలో ఆరితేరిపోయిన వారికి ఆయన అండదండలు పెద్ద ఎత్తున ఉండడంతో ఈ వ్యవహారం మొత్తం సులభంగా సాగిపోతోంది. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలను మరింత మంది వ్యక్తులతో మీ ముందుకు తీసుకొస్తాం.. మేజర్ న్యూస్.

# ఎన్నికల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు.మంగళవారం అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికలపై పోలీస్, కమర్షియల్ ట్యాక్సెస్,ఎక్సైజ్ మరియు ఇన్కమ్ ట్యాక్స్ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, సెబ్ ఏఎస్పీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల ఎక్స్పెండిచర్ కు సంబంధించి, జిల్లాలో సున్నితమైన నియోజకవర్గాలను గుర్తించడంపై అధికారులతో చర్చించారు. అలాగే సెక్షన్ 123 ఆర్.పి యాక్ట్, 171 బి, 171 సి యాక్ట్ లను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అధికారులు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతాలు కర్ణాటకకు అనుకొని ఉండడంతో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లను మరింత బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోస్ట్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్టీ, తదితర అన్ని రకాల టీమ్లు యాక్టివేట్ కావాలన్నారు. ఎన్నికలకు ముందస్తుగానే చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం ద్వారా ముందస్తు అక్రమ రవాణాలను అరికట్టవచ్చన్నారు. చెక్ పోస్టులలో సీజ్ చేసిన వివరాలను ప్రతిరోజు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. పోలీస్, ఇన్కమ్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ, సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా డబ్బు, మద్యం, డ్రగ్స్, ఇతర యాంటీ సోషల్ ఐటమ్స్ అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే అక్రమ రవాణా జరిగే అవకాశాలున్న నేపథ్యంలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో 24 చెక్ పోస్ట్ లు, 6 డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్పిఎఫ్ రైల్వేస్టేషన్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని, ఎన్నికల నేపథ్యంలో ఇన్కమ్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను అర్ధం చేసుకోవాలన్నారు. బ్యాంకుల్లో ఎక్కువ డిపాజిట్లు, క్యాష్ బ్యాలెన్స్, జువెలరీ షాప్ లు, పెట్రోల్ బంక్ లు ఇలా అన్ని అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు రాంభూపాల్ రెడ్డి, కరుణకుమారి, వరప్రసాద్, ఎల్డిఎం సత్యరాజ్, డీసీఓ ప్రభాకర్ రెడ్డి, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ శేషారెడ్డి, ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల సెల్ డిటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## రైతులుపంట రుణాలను రెన్యువల్ చేసుకోండి

**- అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి**



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ పరిధిలో రుణాలు తీసుకున్న రైతులందరూ సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని, అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే వడ్డీ రాయితీ పొందగలరని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి పేర్కొన్నారు. అలాగే రెన్యువల్ కోసం వచ్చే రైతులందరూ పట్టాదారు పాసుబుక్, వన్ బి, అడంగల్, రుణ గ్రహీత ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఓటర్ కార్డు, పాన్ కార్డు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మరియు నామిని ఆధార్ కార్డు తీసుకుని బ్యాంకులో సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, సంఘం సిబ్బంది దేవేంద్ర, శ్రీనివాసులు పేర్కొన్నారు.

## కులగణన, జగనన్న ఆరోగ్య సురక్ష అంశాలపై సమీక్ష సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం బెలుగుప్ప ఎంపిడివో కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శులతో ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో సమీక్షించిన అంశాలు 1) కులగణ సర్వే 2) జగనన్న ఆరోగ్య సురక్ష -2. (3) 9 వ తేదీ మండల స్థాయిలో నిర్వహించు డివార్మింగ్ కార్యక్రమము పై విధివిధానాలు 4) 2022-2023 సంవత్సరంలో 15 వ ఆర్థిక సంఘం క్రింద చేపట్టిన పనులను సిఎఫ్ఎంఎస్ నందు పేమెంట్ కాని బిల్లును అప్లోడ్ చేయుట 5) నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద హౌస్ సైట్ డాక్యుమెంట్స్ లను రిజిస్ట్రేషన్ లు చేయుట మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ సుబ్బ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవ రెడ్డి, పిఆర్ ఇంజనీర్ సుధాకర్, పంచాయతి కార్యదర్శులు రమణ మూర్తి, పాండు, శమంతక మణి, మమత, అశోక్, ఉమా శంకర్, శ్రీరాములు, రవి కుమార్, వెంకటేశులు, గోపాల్, జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## 8న ఉచిత కంటి వైద్య శిబిరం



గుత్తి, మేజర్ న్యూస్ : స్థానిక గాంధీ చౌక్ సమీపంలో యమ్.యస్ జూనియర్ కాళాశాల అవరణలో ఈ నెల 8 న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి అకుల శ్రీనివాసులు మంగళవారం విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి అకుల శ్రీనివాసులు అద్వర్యంలో ఈ నెల 8వతేది గురువారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకు నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరం కడప పుష్పగిరి హస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య నిపుణులతో వయస్సు సంబంధం లేకుండా అందరికీ ఉచిత కంటి పరిక్షలు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత, కంటి శ్లుకాలు గుర్తించి వారికి వారి ఉచిత కంటి ఆపరేషన్ చేయబడును. వీటితో పాటు ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న వారికి ప్యాకో ఆపరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా కంటి పరిక్షలకు ఎంపికైన వారికి ఉచిత రవాణా వసతి తో పాటు బోజనాల సదుపాయం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు.

## చిన్న ముష్టూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామస్థాయిలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని చిన్న ముష్టూర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి గ్రామంలోని 400మంది రోగులు హాజరయ్యారు. వైద్య శిబిరానికి ప్రత్యేక గైనిక్ వైద్య నిపుణులు కుముద, గొంతు, ముక్కు, చెవి నిపుణులు డాక్టర్ అర్జున్ హాజరయ్యారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎద్యుకేటర్ ఎస్ ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎం. ఎల్ హెచ్ పి లు భవాని, భారతి, రూప, హె బ్బిబా, నాగ స్వరూప, హిమబిందు, ఏఎన్ఎం లు కోమల, చాముండేశ్వరి, పద్మావతి, లలిత హేమలత, సలీమా, అనూష, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'సిద్ధం' కార్యక్రమానికి సిద్ధం కండి

### -ఎంపీ తలార రంగయ్య పిలుపు



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఈ నెల 11వ తేదీన రాప్తాడు వద్ద జరిగే "సిద్దం" కార్యక్రమానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి అధ్యక్షతన మంగళవారం వైసీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్రకార్యదర్శి తిప్పేస్వామితో కలిసి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం-అభివృద్ధి ధేయంగా సుపరిపాలన అందిస్తున్న జననేత జగనన్న పాలనను ప్రజలలోని తీసుకువెళ్లేందుకు వై.యస్.ఆర్.సి.పి కుటుంబ సభ్యులందరూ భాద్యత తీసుకుని, రానున్న ఎన్నికల్లో 175 కు 175 స్థానాలు గెలిపించేందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈ నెల 11వ తేదీ రాప్తాడులో జరిగే సిద్ధం కార్యక్రమానికి రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరవుతున్నారని అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమల నాగరాజు, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రాష్ట్రవాల్మీకి స్టేట్ డైరెక్టర్ కేంచంపల్లిపాలక్షి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మ్యూజిసాబ్, మండలంలోని మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, స్టోర్ డీలర్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయల మరాఠీ

మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియాలో మాత్రం సొంత ఖర్చులతో అభివృద్ధి పనులంటూ ఆయన దగ్గరున్న చోటా నాయకుల దగ్గర సిగ్గు,శరం లేకుండా పోస్టులు పెట్టిస్తున్నారని తెలిసింది. ఇవన్నీ చాలక మంత్రగాడి రూపంలో అవతారమెత్తి ఎంతో మంది జీవితాలతో చెలగాటమాడడంలో ఆరితేరారనీ పక్కా సమాచారం. గతంలో ఈ మాయల మరాఠీ సైకిల్‌తొక్కుకొంటూ పాలమ్మిన వ్యక్తిగా ఆయా మండలాల్లో ఫేమస్ అని తెలిసింది. అయితే ఎంత పాలమ్మితే రూ.కోట్లకు ఎలా పడగెత్తాడు అన్న ప్రశ్నకు మాత్రం ఎవరి వద్ద సమాధానం లేదు. మోసం నయవంచనలో ఆరితేరిన కారణంగా నమ్మిన వాళ్లను మోసం చేయడంలో వెన్నతో పెట్టిన విద్యగా మార్చుకున్నాడని తెలిసింది. ఇన్నాళు ఈయన ఒక ప్రజా ప్రతినిధి తో అంటకాగి మండలాన్ని శాసించాడు. బడా బడా నాయకులు ఆ మండలంలో ఉన్నప్పటికీ వారందరినీ భయభ్రాంతులకు గురి చేసి చెలామణి అయ్యాడు. ఆ పార్టీ అధిష్టానం టికెట్‌ను మరో వ్యక్తికి కేటాయించడంతో అర క్షణం ఆలస్యం చేయకుండా ఇన్‌చార్జ్ వద్దకు పరుగులు తీశాడు. ఏదో ఉద్దరించినట్లు.. ఏమోమో చేసేస్తున్నట్లు మండలం తన ఆధీనంలో ఉన్నట్లు బడాయి కూతలు కూసి నాలుగు కార్లను, పది మంది జనాలను వెంటబెట్టుకొని పెద్ద ఫోజిస్తూ.. క్యాబినెట్ మినిస్టర్ హోదాలో ఉన్నట్లు బిల్డప్ ఇస్తూ కాన్వాయ్ మోత మోగిస్తున్నాడు. ఇటీవల ఒక మండల కేంద్రంలో ఇన్‌చార్జ్ పరిచయ వేదిక సందర్భంగా కదిరి నుండి నాలుగు కార్లలో బయలుదేరి నానా హంగామా చేసినట్లు ఆ మండలానికి చెందిన కొందరు తెలుపుతూ ఆయన శ్కెలిపై దుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఇన్‌చార్జ్ వద్దకు వెళితే ఆగడాలు జరగని భావించిన మంత్రగాడు అప్పటి ప్రజా ప్రతినిధి వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడు. అడ్డొచ్చిన అందరిని లారీతో గుద్దిస్తానని బహిరంగంగా వక్రబుద్దిని చాటాడు. అప్పట్లో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయింది. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఒక నాయకుడి ద్వారా బేరమాడి మళ్లీ అధికార పార్టీలోకి చేరాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్‌గా గెలుపొంది, అన్నీ తానే వ్యవహరిస్తున్నాడు. సర్వసభ్య సమావేశానికి ఆయనకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ సమావేశంలో మధ్యలో దూరి నానా హంగామా చేశాడు. అధికారులను బెదిరింపు ధోరణిలో మాట్లాడాడు.




### వేంపల్లిలో మంత్రగానికి దేహశుద్ధి..

ఇటీవల కాలంలో తన వక్రబుద్ధి ప్రదర్శిస్తూ నియోజకవర్గంలో చెలామణి అయినట్లే పక్క జిల్లాలో కూడా చూపిద్దామనుకొన్న ఆ మంత్రగాడికి కడప జిల్లాలోని వేంపల్లి సమీపంలో ఆ జిల్లా వాసులు చితక బాదారు. వాస్తవానికి ఇక్కడ జరిగింది ఏమిటంటే.. కడప జిల్లాలో రైస్ పుల్లింగ్ పేరుతో లక్షలు దండుకొని మోసం చేసి పరారై వస్తుండగా..ఈ విషయాన్ని పసిగట్టిన ఆ జిల్లా వాసులు వేంపల్లి సమీపంలోకి రాగానే మంత్రగాడిని చితక బాదారు. అయితే మండల కేంద్రంలో మాత్రం అయన అనుచరులు ఆ మంత్రగాడికి యాక్సిడెంట్ అయిందని నమ్మబలికారు. అయితే స్థానిక ప్రజా ప్రతినిధితో పాటు ఓ ఎమ్మెల్సీ, నియోజకవర్గంలో పలువురు నాయకులు పరామర్శలు చేసి సానుభూతిని తెలియజేశారు. అయితే నిజం తెలుసుకొన్న ఆ మండల ప్రజలు మంత్రగాడికి వేంపల్లి వాసులు శాస్తి చేశారంటూ పెద్ద ఎత్తున అప్పట్లో చర్చ జరిగింది. ఇతగాడికి ప్రజల నుండి అక్రమంగా దొబ్బిస్తున్న సొమ్ముతో హైదరాబాద్,, బెంగుళూరు సిటీలలో ఆస్తులున్నట్లు సమాచారం. కేవలం పాలమ్మిన వ్యక్తికి కోట్ల ఆస్తులు వచ్చాయో అర్థం కాక పలువురు ముక్కున వేలేసుకొంటున్నారు, నూతనంగా నియమితుల్కెన వైసీపీ ఇన్‌చార్జ్ వద్ద తహశీల్దార్‌కు ఫోన్ చేసి బెదిరింపు దోరణి అవలంభించినట్లు సమాచారం. ఆ దుర్మార్గుడి ఆగడాలకు నూతనంగా వత్తాసు పలకడం ఎంత వరకు సమంజసమని అధికారులకు తెలియాల్సి ఉంది . మండల కేంద్రంలో ప్రైవేటు, ప్రభుత్వ వైద్యుడిపై దాడికి పాల్పడి తిట్ల పురాణంతో హడలెత్తించాడు. వయసు రీత్యా పెద్దవాడు. మండలంలో ఆ ప్రముఖ వైద్యుడుగా సుపరిచితుడు. ఆయనపైన దాడిని యావత్తు మండలం ముక్త కంఠంతో ఖండించినా కూడా ఈదుర్మార్గుడిలో మార్పు రాలేదు.

### 'సూర్య' కథనంపై రాష్ట్ర స్థాయి అధికారులు ఆరా !

బ్లఫ్ మాస్టర్.. మాయమాటలే పెట్టుబడి... అమాయకులే టార్గెట్ అనే కథనం ఆదివారం 'సూర్య'దినపత్రికలో ప్రచురితమైంది. కథనంపై ఉమ్మడి జిల్లాలో సంచలనం రేకెత్తించింది. జిల్లా ఉన్నతాస్థాయి అధికారులతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులు కథనంపై ఆరా తీసినట్లు విశ్వసనీయ సమాచారం. అమాయకులను టార్గెట్ చేస్తున్న ప్రభుద్దుడి తతంగంపై త్వరలో విచారణ చేసే అవకాశం ఉందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఎర్రచందనం స్మగ్లర్ల

# బరితెగింపు!!

మొదటి పేజీ తరువాయి

అరికట్టాలని చూసిన పోలీసు సిబ్బందిపై కూడా దాడులు దౌర్జన్యాలు చేయడం తరచూ చూస్తున్నాం. తాజాగా అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలం చీనేపల్లి వద్ద ఎర్రచందనంస్మగ్లింగును అరికట్టడంలో భాగంగా అక్కడ పోలీసు సిబ్బందిపై దాడులకు సైతం దిగారు. స్మగ్లింగ్ వాహనాన్ని ఎలాగైనా ఆపాలని ప్రయత్నించిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ కురుబ గణేశ్ (30)ను అదే వాహనంతో ఢీకొట్టారు. దీంతో ఆ కానిస్టేబుల్ అక్కడికక్కడేమృతిచెందాడు. మృతిచెందిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ కురుబ గణేశ్ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లికి చెందిన వ్యక్తి .ఈయన 2013లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలోకి చేరాడు. గత కొన్నాళ్ల నుంచి అన్నమయ్య జిల్లాలో కేవీపల్లి మండలంలో పనిచేస్తున్నాడు. ఒక్కగానొక్క కొడుకైన గణేశ్ ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో హతం కావడంతో ధర్మవరంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

### కుటుంబనేపథ్యం..

ధర్మవరం పట్టణం 40వ వార్డుకు చెందిన బిల్లే శ్రీరాములు, అలివేలమ్మ దంపతులకు ఏకైక కుమారుడు గణేశ్, కాగా ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అల్లారు ముద్దుగా చూసుకుంటున్న కుమారుడు గణేశ్ కష్టపడి 2013లో పోలీసు ఉద్యోగం సాదించాడు. 6 ఏళ్ల క్రితం తండ్రి మృతిచెందాడు. కురుబ గణేశు 9ఏళ్లక్రితం రామగిరి మండలం పెనుబోలు గ్రామానికి అనూషను వివాహం చేసుకున్నాడు. ఈయనకు ఇద్దరు కుమారులు రాజకిశోర్, వేదాంతు ఉన్నారు. గణేశ్ స్మగ్లర్లను అరికట్టేందుకు వెళ్లి వారి చేతిలో మృతిచెందడం పట్ల ఆ కుటుంబసభ్యులు పడుతున్న రోధన అంతాఇంతాకాదు. అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ బంధువులందరిలోనూ మంచి వ్యక్తిగా మెలుగుతున్న గణేశ్ స్మగర్ల చేతిలో మృతిచెందడంతో గుట్టకిందపల్లిలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

### నేడు అంత్యక్రియలు...

స్మగర్లచేతిలో మృతిచెందిన గణేశ్ మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లి వద్ద జరిగే అంత్యక్రియలను పోలీసు లాంఛనాల మధ్య నిర్వహించనున్నారు.

## జగన్‌ను సీఎం చేయడమే మన ధ్యేయం

### సిద్ధం సభను విజయవంతం చేయండి

### ఏపీఐఐసీ చైర్మన్, సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



కనేకల్లు మేజర్ న్యూస్ : కనేకల్లు మండల వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణుల, కుటుంబ సభ్యులతో, గ్రామ వాలంటీర్లతో సమీక్ష సమావేశం. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 1వ తేదీన అనంతపురంలో సిద్ధం సభను విజయవంతం చేయాలని రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి కార్యకర్తలకు భారీ ఎత్తున జనాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కణేకల్ మండల కేంద్రంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్ లో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నా మీద నమ్మకంతో నాకు నియోజవర్గం ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. వైఎస్సార్ సీపీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు సిద్ధం సభకు వెళ్లెందుకు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు గౌనీ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి పద్మావతి, ఎంపీపీ సంధ్య, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, కన్వీనర్ ఆలూరు చిక్కన్న, నాయకులు కేశవరెడ్డి, జయరాం రెడ్డి, రఫ్. ఆర్కే బద్రీనాథ్, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మారేపల్లి మారెన్న, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సావాలను విజయవంతం చేయాలని డిటిడబ్ల్యు రామాంజినేయులు పేర్కొన్నారు. మంగళవారం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాగడ్ నందు టీటీడీ కళ్యాణ మండపంలో సెవాలాల్ ట్రస్టు ఆధ్యక్షులు జగన్నాథ్ రావు, ఉపాద్యాక్షులు కేశవనాయక్, కోశాధికారి రవీంద్రనాయక్, జనరల్ సెక్రటరీ టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్ అద్యక్షతన అన్ని శాఖల ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యు రామాంజినేయులు మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 13, 14, 15వ తేదీలలో అత్యంత భక్తి శ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సావాలు జరుగుతాయన్నారు. ఈ ఉత్సవాలకు భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు బంజారాలు సంఘం ప్రముఖులు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు అధిక సంఖ్యలో హాజరవుతారని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకొవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ, తాగునీరు, పారిశుద్ధ్య కార్మికులు పూర్తిగా సహకరించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం అనంతపురం. గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే సేవాఘడ్‌లో జరిగే ఉత్సవాలకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులకు కొరారు. కార్యక్రమంలో విద్యుత్ ఈఈ సాయిశంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ రాజ్ కుమార్, గుంతకల్లు, గుత్తి తహశీల్దార్లు గుత్తి సిఐ వెంకటరామిరెడ్డి, గుంతకల్లు సిఐ, గుత్తి మునిసిపల్ కమీషనర్ శ్రీనివాసులు, సిడిపిఓ డిల్లీశ్వరి, ఎంపీడీవోలతో పాటు అయా శాఖ ఆధికారులు, ట్రస్టు సభ్యులు రామచంద్రనాయక్, సుబ్రహ్మణ్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీ అంతు చూస్తానంటూ బెదిరింపులు

- తలుపుల ఉప సర్పంచ్ నుంచి తనకు ప్రాణహాని- ఎంపీపీ
- తలుపుల ఎస్ఐకు, కదిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం : ఎంపీపీ



తలుపుల ఎస్ఐ మగ్బుల్‌బాషాకు ఫిర్యాదు చేస్తున్న తలుపుల ఎంపీపీ రఫినాయక్

**కదిరి, మేజర్‌న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారంఎంపీపీ రఫినాయక్, తలుపుల ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి (డిక్కిబాబు), ఆయన అనుచరులు ప్రభువర్ధన్, బొజ్జ రమేష్‌లు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకొంది. జరిగిన సంఘటనపై తలుపుల ఎస్ఐ మగ్బుల్‌బాషా, కదిరి రూరల్ సీఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. సీఐ, ఎస్ఐలకు ఎంపీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మంగళవారం మధ్యాహ్న సమయంలో ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి, ప్రభువర్ధన్, రమేష్‌లు తన చాంబర్‌కు వచ్చారని, టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ బదిలీ నీవు ఎవరెంటూ, టెక్నికల్ అసిస్టెంట్‌కు తలుపులలోనే డ్యూటీ వేయించాలని తనను నానా బూతులతో దుర్భాషలాడినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. టెక్నికల్ అసిస్టెంట్ విషయంలో కలుగజేసుకొంటే తనను చంపుతామని భయబ్రాంతులకు గురి చేసినట్లు పిర్యాదులో తెలిపారు. ఎంపీడీఓ, ఎంపీటీసీల సమక్షంలో తనపై ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి, అనుచరులైన ప్రభువర్ధన్, రమేష్‌లు తన చొక్కా పట్టుకొని దాడి చేశారన్నారు. నిన్ను పబ్లిక్‌గా చంపుతామని తీవ్రంగా హెచ్చరించినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై తలుపుల పోలీస్‌స్టేషన్, కదిరి రూరల్ సీఐ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఎంపీపీ రఫినాయక్ తెలిపారు.

## ప్రగతి జాడలేని జగన్ పాలన

### మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అరాచకం, విధ్వంసం తప్ప అభివృద్ధి జాడలెక్కడా కనిపించడం లేదని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. పట్టణంలోని 13వ వార్డులో వైసిపికి చెందిన 30 కుటుంబాల వారికి పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ రెడ్డి పాలనలో పెరిగిన నిత్యావసరాల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనాలు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఏమి తినలేని, కొనలేని దుస్థితికి వైసీపీ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. జగన్ గెలిచాక తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలను పెంచాడన్నారు. వంట గ్యాస్ ధరలు కూడా మూడింతలు పెరిగాయన్నారు. చంద్రబాబు పాలనలో నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవని కాలవ గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదల వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందన్నారు. చంద్రబాబు పాలనతోనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. దుర్మార్గమైన జగన్మోహన్ రెడ్డి పాలనను రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి టిడిపి - జనసేన కూటమిలు అహర్నిశలు శ్రమిస్తున్నాయన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడిని, రాయదుర్గంలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జనసేనా ఇంఛార్జి కరెగౌడ మంజునాథ, వార్డు ఇంఛార్జి నాగరాజు నాయక్, ఏటూరు కుమార్, కురుబ ప్రహ్లాద, తమ్మన్న, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు కద్దిపుడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, పోరాళ్ళ పురుషోత్తం, బండి భారతి, కేదిమి తిప్పేస్వామి, బంగి శంకర్, వేణు, ఇనాయత్, వై. వెంకటేశులు, ఎస్సీ సెల్ మల్లీ , దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టా విప్పితే మన పరిస్థితి ఏమిటి?



**మొదటి పేజీ తరువాయి**

చేస్తూ అర్హులకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే బత్తలపల్లి, ధర్మవరం మండలాలకు చెందిన బాధితుల నుంచి జిల్లా రెవిన్యూ అధికారులకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు అందాయి. ప్రదానంగా ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు,మ్యూటేషన్ తదితరవాటిలో అధికార పార్టీనాయకులకు అనుకూలంగా పనిచేస్తూ కోట్లాది రుపాయిలు దండుకున్నట్టు తెలుస్తోంది. దీంతో అర్హులైన వారు భూములు కోల్పోయి ఆర్థికంగా దెబ్బతినగా అనర్హులకు మాత్రంఅందలం ఎక్కించి భారీ ఎత్తున భూములు కట్టబెట్టినట్టు తెలుస్తోంది. ఈ అవినీతిపై విచారిస్తే రెవిన్యూలో అవినీతి బట్టబయలయ్యే పరిస్థితి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది.

**అవినీతి ఎలా జరిగిందంటే..**

ధర్మవరం, బత్తలపల్లి మండలాల్లో రెవిన్యూ అధికారుల అవినీతి తారాస్థాయికి చేరిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధి చెప్పిన వాటికల్లా ఊకొడుతూ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేశారన్న అపవాదు కూడా మూటకట్టుకున్నారు. అంతేకాకుండా వివాదాస్పద భూముల విషయం లో కలుగజేసుకుని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ భూములు (అసైన్మెంట్) స్వాధీనంలో ఉన్నప్పటికీ వాటిని లాక్కొని అధికార పార్టీకిచెందిన కొందరికి కట్టబెట్టడం ద్వారా పెద్ద ఎత్తున డబ్బుచేతులు మారినట్టు తెలుస్తోంది. అసైన్మెంట్ కమిటీ ద్వారా విచ్చల విడిగా అధికారపార్టీకి దారాదత్తం చేశారన్న విమర్శలు కూడా బలంగా వినిపిస్తు న్నాయి. దాదాపు 600 ఎకరాల దాకా అధికార పార్టీ నాయకులకు విలువైన భూములు కట్టబెట్టినట్టు తెలుస్తోంది. స్థలాల విషయంలో కూడా అనర్హులకే పంపిణీ చేసి భారీ మొత్తంలో డబ్బులు నొక్కేసి నట్టు ఆ శాఖలోనే వినిపిస్తున్నా యి. ఈ నాలుగున్నర సంవత్స రంలోనే రెవిన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సైతం కోట్లాది రూపాయిలు వెనుకేసుకొచ్చా రంటే అక్కడ ఏ స్థాయిలో అవినీతి జరిగిందో చెప్పకనే తెలుస్తోంది. బత్తలపల్లి ఆర్టీసీ బస్టాండ్లోని ఆవరణంలోగల రోడ్డు పోరంబోకు స్థలంలో ఉన్న దాదాపు 41 సెంట్లు ఆన్లైన్ కు ఎక్కించేందుకు అధికారపార్టీకి చెందిన కొందరు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. వీటిపై కూడా జిల్లా అధికారులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా జగనన్న, ఇందిరమ్మ కాలనీల్లో అధికార పార్టీ నాయకులకు విచ్చలవిడిగా పట్టాలు పంపిణీ చేసినట్టు తెలుస్తోంది. పట్టా పొందిన అధికార పార్టీనాయకులు, కార్యకర్తలు అక్కడ బారీగా క్రయవిక్రయాలు జరుపుతున్న సంగతి మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**మీరే మమ్మల్ని రక్షించాలి..**

**కలెక్టరేట్‌కు వెళ్లిన అధికారికి మొర..**

తానుచేసిన తప్పులు కలెక్టర్ దృష్టికి రానీయ్యకుండా ఎలాగైనా రక్షించి మా ఉద్యోగాలు కాపాడాలని కొందరు అవినీతి వీఆర్వోలు అందరూ కలిసి ఇటీవల బత్తలపల్లి నుంచి కలెక్టరేట్కు బదిలీ అయిన ద్వితీయ శ్రేణి అధికారికి మొరపెట్టుకున్నట్టు తెలుస్తోంది. అదంతా నేను చూసుకుంటా మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎవరికి ఇచ్చేది వారికి ఇచ్చేస్తే మీరు చేసిన అవినీతిని అక్కడికక్కడే తొక్కి పడేయవచ్చని, అదంతా నేను చూసుకుం టానంటూ భరోసా ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో కొంద రు అవినీతికి పాల్పడ్డ వీఆర్ఓలు ఆ అధికారికి భారీగా మొత్తం చెల్లించినట్టు విశ్వసనీయ సమాచారం. ఇంకా పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.. తమ తప్పులను మాత్రం బయటకు రానివ్వద్దంటూ ఆ ద్వితీయ శ్రేణి అధికారికి విన్నవించుకున్నట్టు ఆ శాఖ ద్వారా తెలుస్తోంది.

## సొంత నిధులతో రోడ్డును మరమ్మతులు చేయించిన సర్పంచ్ రామ్మోహన్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి ఆవులన్న గ్రామంలోకి పోవడానికి రోడ్డు మార్గం గుంతులమయం అవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని ఈ సమస్యను గమనించిన సర్పంచ్ రామ్మోహన్ ప్రభుత్వం నిధులతో చేయాలని అధికారులకు విన్నవించుకున్న అధికారులు నిధులు లేవని తెలపడంతో పంచాయతీలో కూడ నిధులు లేవని తెలుసుకున్న సర్పంచ్, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్ఫూర్తితో మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, సర్పంచ్ రామ్మోహన్ సొంత నిధులతో కిలోమీటర్ పైగా ఎర్ర మట్టితో రోడ్డు మార్గము గుంతలు లేకుండా డోజర్ తో రోడ్డు మరమ్మతం చేయించడం జరిగింది. అనంతరం సర్పంచ్ రామ్మోహన్, టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ మా ప్రభుత్వంలో ఈ రోడ్డుకు తారు రోడ్డుకు మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు ఇరువైపులు ఉన్న తోటవాళ్లు ఒప్పుకోకపోవడంతో రోడ్డు మార్గం నిలబడిపోయిందని కానీ ప్రభుత్వం మారడంతో ఈ ప్రభుత్వం నిధులతో రోడ్డు వేయాలని సర్పంచ్ అడగగా నిధులు లేకపోవడంతో ఎన్నికల లో ఇచ్చిన హామీతో సొంత నిధులతో ఒక కిలోమీటర్ పైగా ఎర్ర మట్టిని టిప్పర్లతో వేసి రోడ్డుకు మర్మతలు చేయడం జరిగిందని, దాదాపు ఒకటిన్నర లక్ష దాకా ఖర్చుయిందని తెలిపారు. సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చేయించిన సర్పంచు రామ్మోహన్‌ను మండల టిడిపి నాయకులు రాధాకృష్ణ, శ్రీరాములు, సునీల్, ఎర్రి స్వామి, త్రివేది నాయుడు, వెంకటస్వామి, సుబ్బన్న, మనోహర్ తదితరులు అభినందించారు.

# 'సూర్య' వార్తకు స్పందన

## రోడ్డుపై సంత లేకుండా చర్యలు..

నల్లమాడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నల్లమాడ బస్టాండ్ ప్రాంతంలో ప్రతి మంగళవారం వారపు సంత నిర్వహించడం జరుగుతుంది. అయితే వారపు సంత రోడ్డుకు ఇరువైపులా నిర్వహించడంపై వాహన రాకపోకలు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ సంఘటనను ఇటీవల సూర్య దినపత్రికలో ప్రచురించిన కథనానికి పోలీసులు, పంచాయతీ అధికారులు, గేటు నిర్వాహకులు స్పందించారు. మంగళవారం రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయకుండా, రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసేలా వ్యాపారులను ఆదేశించి, అంగళ్లను దూరంగా పెట్టించారు. దీంతో వాహన రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోయింది. ఎన్నో వారాల నుంచి సంతరోడ్డుపై నిర్వహణతో ఇబ్బందులు పడుతుండగా, 'సూర్య'పత్రికలో వచ్చిన కథనంతో అధికారులలో చలనం వచ్చి సమస్య పరిష్కరించారు. మార్చి నెలలో సంత రోడ్డు ప్రక్కన కాకుండా మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొంటామని పంచాయతీ అధికారులు పేర్కొన్నారు.



## 10న ఇన్‌స్పైర్ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 10న రాప్తాడు మోడల్ స్కూల్ లో ఇన్స్పైర్ 2022-23 సంవత్సరానికి ఎంపికైన ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి యు బాలమురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇన్స్పైర్ అవార్డులు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ విద్యార్థులు ఎంపిక కాబడిన ప్రాజెక్టులను తయారు చేయించి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొనాలని ఆదేశించారు. ఇన్స్పైర్ 2022బి 23 జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలకు 106 ప్రాజెక్టులు ఎంపికయ్యాయని, ఎంపిక కాబడిన విద్యార్థులు వారి గైడు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రాజెక్టులతో ప్రదర్శనకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## అవయవదానంపై అవగాహన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అవయవ దానం చేయండి.....మరణం తర్వాత కూడా జీవించండి అనే నినాదంతో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్‌యస్ యస్ యూనిట్ -1, అఖిల భారత శరీర అవయదాన సంఘం ఆధ్వర్యంలో " మంగళవారం అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ సదస్సు లో సంఘం అధ్యక్షురాలు డాక్టర్. సీత మహాలక్ష్మి అవయవ దానం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యస్కేయుకాప్స్ ప్రిన్సిపాల్ డా. సోమశేఖర్, ,యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీ. సత్య సౌమ్య, యస్ కే యు ,యన్ యస్ యస్ కోఆర్డినేటర్ ప్రో. మురళిధర రావు , యన్‌యస్‌యస్ ఆఫీస్ స్టాఫ్ ఆదినారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు కుటుంబాలను గుర్తుంచుకోవాలి : ఎంవీఐ

తనకల్లు, మేజర్ న్యూస్ : రోడ్డుపై ప్రయాణం చేసే టప్పుడు ప్రతి వాహన దారుడు తమ కుటుం బాలను గుర్తుంచుకొని అప్రమత్తంగా వాహనాల నడపాలని కదిరి ఎంవిఐ వరప్రసాద్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో వాహనదారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం లేవగానే ప్రతి వాహనదారుడు వాహ న కండిషన్ను తనిఖీ చేసుకోవాలని సూచించారు. 18 సంవత్స రాలు నిండిన తర్వాత లైసెన్సులు మంజూరు చేస్తామని మైనర్లు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమ న్నారు. రోడ్డుపై అనుకో కుండా జరిగే ప్రమాదా లను పసిగట్టే అప్రమ త్తత అవసరం అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాహ నదారులకు లైసెన్స్ లేకుంటే చాలా ఇబ్బం దులు ఎదురవుతాయి అన్నారు. ప్రాణం చాలా విలువైనదని మన వల్ల జరిగే పొరపా ట్లకు ఎదుటి వాహనదారునితోపాటు వారి కుటుంబాలు మన కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలను ఇతన ఇతర వాహనదారులకు వివరించి అందరికి అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, వాహనదారులు భాస్కర్ రెడ్డి, గయాజ్, గంగాధర, శ్రీరాములు, లచ్చప్ప, వెంకటరమణ, ఖాదర్ బాషా, చింతలప్ప, గంగన్న , వాహనదారులు పాల్గొన్నారు.



# వ్యవసాయ గోదాముల భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూం కేంద్రంగా వినియోగించుటకు పుట్టపర్తిలో గోడౌన్లను కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయ సమీపంలోని వ్యవసాయ గోడౌన్లను, అందులోని గదులను కలెక్టర్ అరుణ్ బాబు స్వయంగా పరిశీలించారు. త్వరలో ఈవీఎంలను ఇక్కడకు తరలించే అవకాశం ఉందని అధికారులు వెంటనే గోడౌన్ ను శుభ్రపరచాలన్నారు. ఈవీఎంల భద్రపరిచే క్రమంలో భవనంలో అవసరమైన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ,డిఐఓ లక్ష్మన్న తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిషత్ డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ముఖ్య ఉద్దేశం వృత్తి పనులు చేసుకుంటున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పథకంఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 రకాలైన కుల వృత్తుల వారిని గుర్తించినట్లు చెప్పారు. ఇందులో 3 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయము ఉంటుందని, వడ్డీ 5 శాతం మాత్రమే ఉంటుందన్నారు. అర్హత గల వారంతా విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఔత్సహికులకు వారివారి నైపుణ్యాన్ని గుర్తించి తగు శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ అవగాహనా కార్యాక్రమాన్ని నిర్వహించిన యం.ఎస్.యం.ఇ డిఐ అసిస్టెంట్ డైరెక్టర్ డి.వి.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ పథకానికి 13 వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారని మరియు ఈ పథకం 2028 వ సంవత్సరము వరకు కొనసాగుతుందన్నారు. కావున జిల్లాలోని 18 రకాల చేతి వృత్తులవారు మరియు అర్హులు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజా రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం యొక్క విధి విధానాలు మరియు ఉపయోగాల గురించి వివరించారు. ఈ పథకం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రెండవ దశ నుండి మూడవ దశకు సిపార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సిపార్సు చేయాలని జిల్లాలోని సర్పంచులకు ఆదేశాలు ఇచ్చామని తెలియచేశారు. డియల్డిఓ ఓబుళమ్మ మాట్లాడుతూ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యత పెంపొందించు కోవాలని మరియు లబ్ధిపొందాలని కోరారు. సి.ఎస్.సి సెంటర్స్ జిల్లా మేనేజరు కృష్ణ సాగర్ మాట్లాడుతూ ఈ పథకానికి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అనే విషయము మీద అవగాహన కలిపించారు. వీటిపై ఏ విధమైన సందేహాలు ఉన్నా దగ్గరలో వున్న సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ను సంప్రదించవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బి.సి. కార్పొరేషన్, బ్యాంకు సిబ్బంది, జిల్లా పరిశ్రమల శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మడకశిర పట్టణ సీఐ మనోహర్‌ను సన్మానించిన బిజెపి శ్రేణులు

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర పట్టణ అప్ గ్రేడ్ సర్కిల్ సీఐ గా మనోహర్ పదవి బాధ్యతలుచేపట్టిన నేపథ్యంలో మంగళవారం మ సర్కిల్ కార్యాలయంలో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తో పాటు ఆ పార్టీ శ్రేణులు శాలువా ను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ ,మనోహర్ బిజెపి నేతలతో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేయడంతో , అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసాంచి పనిచేయటానికి మీవంతు సహకారం అందించాలని సూచించారు. సన్మాన సభలో కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఆర్ వి గుప్తా, సత్య జిల్లా టీచర్ సెల్ కన్వీన ర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు సతీష్ కుమార్ ,జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బంాయుడు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు సురేష్, ఇంజనీర్ బుజ్జీ రెడ్డి ,పెన్నప్ప పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కరాటే పోటీలలో క్రీడాకారుల ప్రతిభ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 7వ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో కాంగో షో గోజూరియో, కొబుజూట్ షో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఫిబ్రవరి 3, 4వ తేదీల్లో విశాఖపట్నం రాజీవ్ గాంధీ ఇండోర్ పోర్ట్ స్టేడియంలో 7వ అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలు జరిగాయి. యునైటెడ్ షోటో కాన్ కరాటే డో ఇండియా,మహిరా షోటో కాన్ కరాటే డో ఇండియా టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాజుద్దీన్ బాబు, యునైటెడ్ షోటోకాన్ కరాటే డో ఇండియా అధ్యక్షులు హైదర్ అలీ ఆధ్వర్యంలో ఈ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా విశాఖపట్నం వెస్ట్ ఎమ్మెల్యే ఘనబాబు మరియు సినీ హీరో కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులకు కరాటే గురించి వాటి వల్ల కలుగు లాభాలు గురించి తెలియజేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కరాటే మాస్టర్ వి. మురళీకృష్ణ రెడ్డిని మెమెంటోతో సత్కరించారు. ఈ పోటీలలో అనంతపురం జిల్లాకు చెందిన కాంగో షో గోజూరియో కరాటే విద్యార్థులైన వి. హాసిని రెడ్డి బంగారు,కాంస్య పతకము, ఎల్. అర్హమ్ జైన్ బంగారు,కాంస్య పతకము, ఎల్. ఓహాస్ జైన్ బంగారు,కాంస్య పతకము,ఏ.సమీర్ బంగారు, కాంస్య పతకము మరియు ఎల్. సిద్ధార్థ నాయక్ రెండు కాంస్య పతకాలు కటా,కుమితే 10 విభాగాలలో పాల్గొని 4 బంగారు , 6 కాంస్య పతకాలు సాధించి అనంతపురం విద్యార్థులు వారి సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులకు వారికి శిక్షణ ఇచ్చిన గురువు వీ.మురళీకృష్ణ రెడ్డి, సినీ హీరో సుమన్ తల్వార్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



# అందరికీ ఓటు హక్కు కల్పిస్తాం : ఆర్డిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ ఓటు హక్కును కల్పిస్తామని ఆర్డిఓ వెంకటశివరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీ ప్రతినిధులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా సార్లు సమావేశాలు జరిగిన మా సమస్యలు పరిష్కారం కాలేదని వారు వాపోయారు. పగటి బందీగా పారదర్శకంగా జరిగితే గాని సమస్యలు తీరవని వారు వాపోయారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ఇకనుంచి అటువంటి సమస్యలు ఉండవని తప్పక బిఎల్ఓ లచే పారదర్శకత్వం కూడినటువంటి విచారణను నిర్వహించి, అందరికీ న్యాయం చేకూర్చుతామని హామీ ఇచ్చారు. 5/1/23 నుంచి 22/1/24 వరకు ఫారం-6 21,136, ఫారం-7 లో 15,867, ఫారం-8 లో 16,406 వచ్చిన క్లైమ్ లను పూర్తి దశలో విచారణ జరిపి కంప్యూటర్లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా వచ్చిన క్లైములను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఓటు హక్కు కల్పించే విధంగా తాము కృషి చేస్తామని తెలిపారు. మృతులు, బదిలీలు, డబుల్ ఓట్లు, తొలగింపులు వీటన్నింటి పైన పారదర్శకతతో కూడిన పనులను బిఎల్వోల చేత నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల పూరోభివృద్ధికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకొని ఓటును పొందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, సిబ్బంది రాజకుమార్, వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంగీత విభావరి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంస్కృతిక మండలి వారి సౌజన్యంతో అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం సంగీత విభావరి అనే కార్యక్రమాన్ని సభాధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, ముఖ్య అతిథి సోలిగాళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల కచేరి కార్యక్రమం అభిమానుల్ని ముగ్ధుల్ని చేసింది. వాక్యతగా హిందీ పండిట్ వేణుగోపాల్ వ్యవహరిచంద్ర తీరు అందరిని ఆకర్షింప చేసింది. గాయని గాయకులుగా డీజే ఆర్కెస్ట్రా-షఫీ, ఏఎస్ఐ- అనంతపురం శ్రీరాములు, పూజారి రామాంజనేయులు, లింగం వెంకటేశులు, పులిచెర్ల శ్రీనివాసులు, బండారు మురళి, సింగర్ జ్యోతి- అనంతపురం, సింగర్ లక్ష్మీ చౌదరి- ధర్మవరం, వీరందరూ పాడిన పాటలు జ్ఞాపకం తెచ్చుకుంటూ వినోద సంతోషాన్ని పంచుకున్నారు. సత్రశాల ప్రసన్న కుమార్, సోలిగాళ్ల వెంకటేశులు, బాలం శ్రీనివాసులు, రంగనా నాగభూషణము మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సాంస్కృతిక మండల లో నిర్వహించుట సంతోషించదగ్గ విషయమని, ప్రతి సంవత్సరము ఇటువంటి కార్యక్రమాలు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం నిర్వహించుట అభినందించదగ్గ విషయమని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల్లో సింగర్ షఫీ పాడిన భైరవ దీపం సినిమాలోని శ్రీ తుంబర నారద అనే పాట ప్రేక్షకులను అబ్బురపరిచింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమం పట్ల ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు, అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఆశా వర్కర్ల యూనియన్‌కు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల విరాళం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్ల యూనియన్ కు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మరో మారు తన ఉదా రతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ కు తన వంతుగా 50వేల రూపాయల విరాళాన్ని అందించారు. అనంతరం గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టిన ఆశా వర్కర్లు ఆందోళన ఉధృతం చేయడంలో భాగంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టా రాణి విషయం తెలుసుకున్న తాను ఈ ఆందోళన కార్యక్రమాలకు ఖర్చులకోసం విరాళాన్ని అందించినట్లు వారు తెలిపారు. అనంతరం ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నూతన ఆర్డీవో వెంకట శివరాంరెడ్డి కు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం తాలూకా జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తిరుపాల్ తాలూకా అధ్యక్షులు సాయి ప్రకాష్ కోశాధికారి వరప్రసాద్ తోపాటు దీప తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఆర్డిఓకు విన్నవించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ప్రాజెక్టు సమావేశంలో కనీస సౌకర్యాలు లేవు

**- సిఐటియు జిల్లా కార్యదర్శి రమేశ్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి హెల్పర్స్ కు ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు ప్రతి ప్రాజెక్టు సమావేశంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఐసిడిఎస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు, వారికి కనీసం తాగడానికి నీళ్లు సౌకర్యం, మరుగుదొడ్లు ఉన్నా నీళ్లు ఉండడం లేదని, పలుమార్లు సిడిపిఓ శాంత లక్ష్మికి వినతిపత్రం రూపంలో ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. మరుగుదొడ్లు ఆఫీసులో ఉన్న బయటికి పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అధికారులకు హెచ్చరించారు. అదేవిధంగా అంగన్వాడీ హెల్పర్స్ ప్రాజెక్టు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెనుకొండ మండలం అధ్యక్షురాలిగా చక్రి బాయి, కార్యదర్శిగా మాలతి, రొద్దం మండలం అధ్యక్షురాలిగా చంద్రమ్మ, కార్యదర్శిగా కవితను నియమించడం జరిగిందాన్నరు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెదబల్లి బాబా, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి భావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డులో టిడిపి ఇంటింటా ప్రచారం



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారానికి మంచి స్పందన వస్తోందని అవార్డు ఇన్చార్జ్ కత్తుల బాబ్జి పేర్కొన్నారు. మంగళవారం భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని అటహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తుల బాబ్జి మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ 6 పథకాలు బాండు రూపంలో ఇచ్చి వాళ్ళకి ఎంత అమౌంట్ వచ్చినది రిజిస్టర్ చేసి ఇస్తున్నామన్నారు. ఇంటింట ప్రచారానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయామని వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కడతామంటూ ఓటర్లు బాహాటంగా వ్యక్తం చేస్తున్నాడు ఆనందదాయకమన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో హిందూపూర్ టిడిపిమహిళా కార్యదర్శి కత్తుల సునీత, మైనారిటీనాయకులు షేక్ హుస్సేన్ మరియు బూత్ కన్వీనర్లు సూర్యనారాయణ, పూజారి నిర్మల, కవల నాగరాజు, పసల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే బికే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ సబ్ డివిజన్ పోలీసు అధికారి బాజి జాన్ సైదాను శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, పెనుకొండ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు రవి శంకర్, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా యాదవ సాధికార అధ్యక్షులు కేశవయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హుజూర్, రాష్ట్ర ఆరె కటిక సాధికార సభ్యులు ఖన్నా, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి జావిద్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** సర్పంచులను అరెస్టు చేసి ఉద్యమాన్ని ఆపాలని చూస్తే అవుతుందాని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోను గుంట్ల భూషణ్ మండిపడ్డారు. పంచా యతీకి రావలసిన నిధులన్నీ మళ్లించడంతో వాటిని పంచాయతీలకు నిధులు వెంటనే కేటాయించాలని కోరుతూ మంగళవారం అమరావతిలో అసెంబ్లీని కార్యక్రమానికి వెళుతుంటే క్షేత్రస్థాయిలో పోలీసుల ద్వారా నోటీసులు ఇచ్చి వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధాలు చేసి అడ్డుకున్నారు. మరికొందరు బస్సుల్లో వెళుతుంటే ఆ బస్సులనే హైజాక్ చేసి ఇతర ప్రాంతాలకు మళ్లించారు. ఇలాంటి పనులు చేయడం ప్రభుత్వానికి మంచిదా.? సర్పంచులు ఏమైనా దొంగలా..? క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై గ్రామాలను అభివృద్ధి చేసే వారిపైనే పోలీసుల ద్వారా దాడులు చేయించడం సీఎం జగన్ కు మంచిది కాదని హెచ్చరించారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరిచ్చిన హక్కులని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో సర్పంచులు అభివృద్ధి కోసం అప్పులు చేసి నిధుల కోసం వేచి చూస్తున్నామన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా మా పంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు చట్టాల పట్ల అవగాహన అవసరం

**- ఏజిపిఎం భాస్కర్ రెడ్డి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మహిళలకు చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన అవసరం అని పెనుకొండ ఏజిపిఎం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలోని సమావేశ భవనంలో నిర్వహించిన అంగన్వాడి హెల్పర్ల సమావేశానికి సిడిపిఓ శాంత లక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏజిపిఎం భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల యొక్క హక్కులను గురించి వివరించారు. మహిళలకు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్వాడీ హెల్పర్ లు పాల్గొన్నారు.





## ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలు

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో మంగళవారం కొల్లాపూరి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చారిత్రాత్మక ప్రదేశంగా వెలుగొందిన రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారిని సోమవారం సాయంత్రం ఊరేగింపుగా కోడిపల్లి గ్రామానికి తీసుకొచ్చి పట్టంగా కూర్చోపెట్టి వివిధ పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మంగళవారం జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం మహిళలు భక్తిశ్రద్ధలతో బియ్యం పిండితో చేసిన చెలిమిడిని జ్యోతులుగా చేసుకొని గ్రామం నుంచి మేళతాళాలతో వాయిద్యాల నడుమ ఊరేగింపు గా తీసుకువచ్చి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి జ్యోతులను అర్పించారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేపట్టారు.

## తహశీల్దార్‌ను కలిసిన వైసిపి నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన జి. నాగభూషణం ను మంగళవా రం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో వైయస్సార్ సిపి నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిసి దృశ్యాలువలు, పూలమాల వేసి అభి నందన తెలియజేశా రు. ఈ సందర్భంగానే గతంలో పనిచేసిన తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ను కూడా పూలమాలలు వేసి సన్మానించి అభినం దించారు. నూతన తహసీల్దార్ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరి ష్కారాన్ని కృషి చేస్తానని, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీ నర్ కాలసముద్రం సూర్యనారాయణ, సర్పంచ్ రెడ్డిపల్లి ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంగి శెట్టి, డీలర్ సూర్యనా రాయణ, షరీఫ్ రెడ్డి పల్లి,యువ నాయకు డు అశ్వత్, గంగి నా యుడు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సిక్ లీవ్‌లకు జీతాలు చెల్లింపునకు జీవో జారీ



కదిరి, మేజర్ న్యూస్ : ఇప్పటి వరకు కేవలం ఆర్టీసీ ఆసుపత్రులు ఇచ్చే సిక్ లకు మాత్ర మే అధికారులు జీతాలు చెల్లించేవారు. జనవరి 30 న ఎన్ఎం యుఎ అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు పి.వి. రమణారెడ్డి, వై.శ్రీనివా సరావులు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ తో జరిపిన సంప్రదింపుల వలన ఇకనుండి ఆర్టీసీ ఆసుపత్రులే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రి, ఎంప్లాయి హెల్త్ కార్డు అనుమతి వున్న ఆసుపత్రులు ఇచ్చే సర్టిఫికేట్ పైన కూడా జీతాలు ఇవ్వాలని మంగళవారం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరు ఆదేశాలు అన్ని డిపో మేనేజర్లు కు ఉత్తర్వు లు జారీ చేయడము పట్ల కదిరి డిపో ఎన్ఎంయునాయ కులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యో గి అకౌంట్ లో లీవులు వున్నచో, జీతం తో కూడిన లీవులను మంజూరు చేయాలని ఎండి ఆదేశించినట్లు తెలిపారు. ఉద్యోగుల చిరకాల సమస్యను పరిష్కరింపచేసిన ఎన్ఎంయు నాయకు లకు, అధికారులకు కదిరి డిపో ఎన్. ఏం. యు.ఎ నాయకులు హరిమోహన్, ఎన్.వి. రమణ, బైరిశెట్టి, రామక్రిష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్.ఐ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ఈసీ ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లాలో పని చేస్తున్న (రిజర్వుడ్ ఇన్స్పెక్టర్) ఆర్.ఐ ఎస్ ఎం వలి , మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి నీ ఎస్పీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పని చేస్తున్న ఆర్ఐ లు ఇక్కడి నుండి బదిలీ కావడంతో, వారి స్థానంలో అన్నమయ్య జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.

## నేడు పట్టణంలో పేపర్ ప్లేట్స్ తయారీ యూనిట్ ప్రారంభం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని పట్టణ మహిళా ప్రగతి యూనిట్ పేపర్ ప్లేట్స్ తయారీ యూనిట్ ను బుధవారం ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పట్టణ మహిళ ప్రగతి సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘం మహిళలు సొంతంగా పేపర్ ప్లేట్స్ తయారు చేసి జీవనో ఉపాధి పొందుటకు ఈ యూనిట్ ఉపయోగపడుతుందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ప్రారంభించే ఈ యూనిట్ ను ఇతర మహిళా సంఘాలు ఆదర్శంగా తీసుకొని వారు కూడా సొంతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఈ యూనిట్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టి ఆడబిడ్డలను కాపాడుదాం..

రొళ్ల, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టి ఆడబిడ్డను రక్షించుదామని పేర్కొన్నారు. రొళ్ళ మండలం అలపనపల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత అనే కార్యక్రమం ఆర్ డి టి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిదండ్రులు అమ్మాయిలు తక్కువ అబ్బాయిలు ఎక్కువ అనే భావన పక్కన పెట్టి ఇద్దరు సమానమే అని బావించి సరైన సహకారం అందించి ప్రోత్సహిస్తే ప్రతి రంగంలో అమ్మాయిలు రాణిస్తారని తెలియజేస్తూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం , ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన



తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియ జేశారు. రొళ్ళ ఏరియా టీం లీడర్ ఓబులేసు మాట్లాడుతూ సమాజం లో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వ ర్లు, ఐ.సి.డి.ఎస్ సూపర్వైసర్ సన్నక్క, ఏరియా టీం లీడర్ ఓబులేసు, ఆర్‌డిటి కౌన్సెలర్ బ్రహ్మణి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వరప్రసాద్, సంధ్యా వాణి, అంగన్వాడి కార్యకర్తలు , చిన్నారులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయండి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో నాగేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వైద్యాధికారులు, మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలని, యు ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి అశోక్ కుమార్ రెడ్డి ఎంఈఓ ప్రసాద్ , వైద్యులు జోష్న సిహెచ్ఓ నగేష్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమైన విద్యావంతుల కోసం ఈ నులిపురుగుల మందులను వేయనన్నట్లు ఆయన తెలిపారు, పిల్లల కడుపులో నుండి ఈ పురుగును మాత్రల ద్వారా నశింప చేయడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుదల సాధ్యమవుతుందని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు ను బట్టి మాత్రలను పంపిణీ చేశారు, 9వ తేదీ మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థులకు ఈ మాత్రలను అందజేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తో పాటు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో నూలు పురుగు నివారణ దినోత్సవానికి పురస్కరించుకొని



పోస్టర్లు విడుదల చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి వరకు 6680 మంది పిల్లలకు ఈ మాత్రాలను అందజేయాల్సి ఉంది విద్యార్థులకు సంఖ్యను బట్టి ప్రధానోపాధ్యాయులు వైద్య సిబ్బంది సమన్వయం సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈనెల 9వ తేదీ హాజరుకాను విద్యార్థులకు 16వ తేదీన మలివిడత అందించాలని సూచించారు.

## శ్రీ సీతారాముల వివాహానికి ఆహ్వానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఈనెల 21న కదిరి పట్టణం లోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో శ్రీ సీతారాముల సీతా కళ్యాణ మహోత్సవం సేవా భారతీయ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించ నున్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రత్యేక వాహనం ద్వారా స్వామివారీ వివాహ మహోత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అత్యంత వైభవంగా సాగే సీతారాముల కళ్యాణం తనివి తీరా చూసి స్వామివారిని దర్శించుకోవాలని భక్తులకు సేవా భారతి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో నూతన బోరు ప్రారంభం..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని ఓరియంటల్ ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి నిధుల తో నూతనం గా ఏర్పాటు చేసిన మంచినీటి బోర్ బావికి మంగళవారం నాడు మోటార్ పంపును బిగించి అనంతరం మంచినీటి బోరును జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణ స్వామి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, కాంట్రాక్ట్ నారాయణ స్వామి, చలపతి తదితరులు ప్రారంభించారు. మంచి నీటి బోరు ఏర్పాటు చేసి నీటి సదుపాయం కలిగించిన నాయకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఓరియంటల్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ ,మానేంపల్లి సర్పంచ్ నిర్మల వేణుగోపాల్ రెడ్డి, మానేంపల్లి ఎంపీటీసీ నాగరాజు ,నాయకులు గజ్జల నారాయణస్వామి, మాధవరెడ్డి, శంకరప్ప, ఆంజినప్ప, మోహన్, ఇర్ఫాన్, పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

మడకశిర మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 8న మడకశిర పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎంపిక చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ ఆఫీసర్ గా నారాయణరెడ్డి జిల్లా ట్రెజరర్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఏ.గోవిందప్ప జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఎన్నికల అబ్జర్వర్ గా అబ్దుల్ ఖాదర్ పెనుకొండ, ఎన్నికల విదులు నిర్వహించ నున్నారని జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా మడకశిర తాలూకా లో వుంటు విదులు నిర్వస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు ఎలక్షన్ లో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ఇంటి స్థలాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులు రిలే దీక్షలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు అందరికీ, ప్రభుత్వం ఇంటి స్థలా లు మంజూరు చేయా లని గత కొన్ని రోజు లుగా తాహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టా రు. ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించక పోవడం ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి అర్హు లైన భవన నిర్మాణ కార్మికులు అందరికీ ఇంటి స్థలాలు మంజూ రు చేయాలని డిమాం డు చేశారు. కార్య క్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాము లు, కుళ్లాయప్ప కార్మి కులు, మహిళలు తదితరులు పాల్గొ న్నారు.



# జగనన్నను మరోమారు ఆశీర్వదించండి...

## – ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి – సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు

గార్లదిన్నె మేజర్ న్యూస్ : సంక్షేమ సారథి జగనన్నను ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు కోరారు. గార్లదిన్నె మండలం కోటంక, మర్తాడు, బూదేడు, క్రిష్ణాపురం, సంజీవపురం, యర్రగుంట్ల, ముకుందాపురం, పెనకచెర్ల డ్యాం, పెనకచెర్ల, పి.కొత్తపల్లి, కొప్పలకొండ, కమలాపురం, తాండా, కేశవాపురం, ముంటిమడుగు, యం.కొత్తూరు,యం. కొత్తపల్లి, రామదాసుపేట గ్రామాల్లో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరాంజనేయులు మాట్లాడుతూ కుల మత పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని ప్రజలకు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రశంసించారు. నియోజకవర్గ ప్రజలు తమ దీవెనలతో గతంలో లాగే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి , ఎంపీపీ వెంకట్ నారాయణ, వైస్ ఎంపీపీ కొంచెం రామ్మోహన్ రెడ్డి ఎంపీటీసీ రామచంద్ర, పెనకచర్ల సర్పంచ్ బ్యాల్లా బచ్చులన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ

## – ప్రజాభివృద్ధికి సూపర్ సిక్స్ పథకాలు
## – తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం : జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: ప్రజల భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ అని తాడి పత్రి పట్టణ పరిధిలోని నందలపాడు 33, 34 వార్డులలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. జేసీ అస్మిత్ రెడ్డి రాకతో నందలపాడు పరిధిలోని జేసీ అభిమానులు, టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకులు పెద్ద ఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోలో ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించడం, ఉపాధి కల్పించడం, సంక్షేమ అభివృద్ధి ఒక చంద్రన్న తోనే సాధ్యమని అన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబునాయుడు అని అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జెసి అభిమానులు పాల్గొన్నారు.

# 8,9 తేదీలలో ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా పర్యటన..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ ఈనెల 8, 9 తేదీలలో జిల్లాలో పర్యటిస్తారని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాలో ఉదయం పదిన్నర గంటలకు, 9న ఉదయం 11 గంటలకు సింగనమల మండలం నాగులగుడం తండాలో ఎస్టి కమిషన్ సభ్యులు పర్యటిస్తారని తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఎస్టీ కమిషన్ సభ్యులు తమ సమస్యలను విన్నవించాలని తెలిపారు.

# చిరుతకు ప్రథమ చికిత్స చేసిన కరుణ సొసైటీ సభ్యులు..

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ : పెనుకొండ ఆర్డీవో చెక్ పోస్ట్ వద్ద నిన్నటి రోజు తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన చిరుతను పుట్టపర్తి మున్సిపాలిటీ లోని ఎనుములపల్లిలో ఉన్న కరుణ సొసైటీకి అటవీ శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తరలించారు. మంగళవారం కరుణ సొసైటి సంస్థ సభ్యులు గాయపడిన చిరుతకు ప్రథమ చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ చిరుతకు గొంతు దగ్గర తీవ్రంగా గాయమైనట్లు పేర్కొన్నారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలిస్తున్నట్లు వారు తెలిపారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎంసీఏ, ఎంబీఏ రెగ్యులర్, సెమిస్టర్ ఫలితాలు విడుదల



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురము జేఎన్టీయూ విశ్వవిద్యాలయం పరిధిలో డిశంబర్, జనవరి నెలలలో నిర్వహించిన ఎంసీఏ మూడవ సెమిస్టర్ (అర్21 ) రెగ్యులర్ , సప్లిమెంటరీ పలితాలు, ఎంసీఏ మూడవ సెమిస్టర్ (అర్20), (అర్17), నాలుగవ సెమిస్టర్ (అర్21), (అర్17), ఐదవ సెమిస్టర్ (అర్17) సప్లిమెంటరీ పలితాలు, ఎంబీఏ మూడవ సెమిస్టర్ (అర్21) రెగ్యులర్ , సప్లిమెంటరీ పలితాలు, ఎంబీఏ మూడవ సెమిస్టర్ (అర్17), నాలుగవ సెమిస్టర్ (అర్21), (అర్17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సా మినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.జేఎన్టీయూఏ. ఏసీ.ఇన్‌ను సంప్రధించాలని తెలిపారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల భవనాలను పరిశీలించిన కలెక్టర్ పి.అరుణ్ బాబు..

కదిరి, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సం బంధించి మంగళవారం కదిరి పట్టణంలో ఈవీఎం ల భద్రతా రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల కు అవసరమయ్యే భవనాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశా ల సందర్శిం చారు. 2024లో సార్వ త్రిక ఎన్నికలకు సంబం ధించి అసెంబ్లీ, పార్ల మెంట్ నియోజక వర్గాల పోలింగ్ లో వినియోగించే ఈవీ ఎంల భద్రతా భవనా లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను పరిశీలించారు. కదిరి నియోజకవర్గానికి అసెంబ్లీకి సంబంధిం చిన భవనాలు, పార్ల మెంట్ కు సంబంధిం చిన భవనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అవసరమయ్యే భవ నాలను కూడా పరిశీలించి, వాహనాలు రాకపోకల సంబంధించిన స్థలాన్ని సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, డి.ఎస్.పి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తాసిల్దార్ సునీత తోపాటు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు

## – ప్రచారంలో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర మేజర్ న్యూస్ : జగనన్న ఆశీర్వదించి మరో మారు ముఖ్యమంత్రిని చేయడంతో పాటు నన్ను ఆదరించి అందలం ఎక్కించం డంటు వైకాపా సమన్వయ కర్త పల్లెబాట పట్టి ప్రచారం హోరెత్తిస్తు ప్రతిగడపకు వెళ్తూ ముందుకు సాగిపోతు న్నారు . ఈ నేపథ్యంలోనే మంగళవారం మండల పరిధిలోని సిద్దగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్థానిక నేతల ఇళ్ల వద్దకు వెళ్లి నాకు మద్దతు ఇవ్వాలని మీ కుటుంబ సభ్యుడిగా భావించి నాగెలుపుకు సహకరించండి అంటు వేడుకోవడం విశేషం. నాకు ఏవర్గం లేదు వైకాపా కుటుంబమే నా కుటుంబం నన్ను ఇంటి మనిషిగా ఆదరించి అందలం ఎక్కించడని వేడుకుంటు గ్రామలంలో అందరిని కలుస్తూ ముందుకు సాగుతు వెళ్ళారు. అదే విధంగా సంక్షేమ పథకాల ఆరాధ్యుడు జగన్మోహన్ రెడ్డిని మరోసారు ముఖ్యమంత్రి చేయడానికి మీరందరూ తోడ్పాటు అందివ్వాలని అభ్యర్థించారు. ఇందులో భాగంగానే సిద్దిగిరి గ్రామంలో నివాసం ఉంటున్న ఏ డి సి సి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు ఆనందంగా రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అభ్యర్థించారు. ఈ యనతో పాటు వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శివకుమార్, వైసీ గోవర్ధన్ రెడ్డి ,మాజీ కన్వీనర్ హనుమంత రాయప్ప, జడ్పిటిసి నరసింహా మూర్తి తదితరులు అభ్యర్థి ఈ రలక్కప్పను వెంటబెట్టుకొని ఆనందరంగా రెడ్డి స్వగృహానికి వెళ్లి మద్దతు తెలపాలనికోరారు. అదేవిధంగా బుల్లసముద్రం గ్రామంలో మండల ప్రాదేశిక ఉపాధ్యక్షుడు శ్రీరాం రెడ్డిని కలిసి అభ్యర్థించారు. ఇందులో భాగంగానే ‘ పట్టణంలోని మైనార్టీ నేతలను కలిసిమద్దతు తెలపాలని కోరారు.



# జీవనజ్యోతి పాఠశాల వ్యవస్థాపకురాలు మృతి..

**-పలువురు సంతాపం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో గత ఐదు దశాబ్దాలుగా వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందించిన జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపకురాలు మదర్ ఎలిజిబెత్ (94) మృతి చెందారు. వీరి మృతి పట్ల పలువురు సంతాపం తెలుపుతూ పార్థీవదేహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. పట్టణంలోని పేద కుటుంబాల పిల్లలకు అతి తక్కువ ఫీజుతో ఎంతోమందికి ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్పించి, ఆ విద్యార్థులు ఐఏఎస్ ఐపీఎస్సీలుగా తీర్చిదిద్దిన ఘనత మదర్ ఎలిజిబెత్ కి దక్కిందీ. ధర్మవరం పట్టణంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలన్నింటికీ మదర్ ఎలిజిబెత్ స్ఫూర్తి ప్రదాతగా ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది. వీరు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఎలిజిబెత్ మరణం పట్టణానికి తీరని లోటు. ఈ సందర్భంగా ప్రస్తుత జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అడ్మిషన్స్ రెవరెండ్ సిస్టర్ ఝూన్సీ, ఆర్ సి ఎం చర్చ్ రెవరెండ్ ఫాదర్ ఏసల జోసెఫ్, ఇతర గురువులు జీవన్ జ్యోతి సిస్టర్స్ బృందము, మఠకన్యలు, క్రైస్తవ విశ్వాసులు, పాఠశాల అధ్యాపకులు, బోధనేతర బృందం ఎలిజిబెత్కు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. వేలాదిమంది వారి స్వగృహానికి చేరుకొని ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు.

# తెదేపా, జనసేనదే గెలుపు

**-రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కు వెళ్లింది**
**-వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో చేసింది విధ్వంసం,అరాచకం, అవినీతి పాలన**
**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు**

**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో విధ్వంసం, అరాచకం,అవినీతి తప్ప రాష్ట్రాన్ని ఉద్ధరించింది ఏమీ లేదని తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారుపట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ నాలుగో రోజు మంగళవారం ప్రచారంలో భాగంగా ధర్మవరం పట్టణంలో గల 39 వ వార్డు రాంనగర్ కాలనీలో తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను ఇంటింటికి అందించి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారిని ధర్మవరం నియోజకవర్గం లో పరిటాల శ్రీరామ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ ఓటర్లను తెదేపా నాయకులు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా రామ్ నగర్ లో పలువురు చేనేత కార్మికులు తెదేపా నాయకులతో మాట్లాడుతూ పట్టణంలో చేనేత వ్యవస్థ పూర్తిస్థాయిలో చిన్నాభిన్నమైందని తెలుగుదేశందిజనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలను పూర్తిస్థాయిలో ఆదుకుని చేనేత వ్యవస్థను బతికించాలని చేనేత కార్మికులు తెదేపా నాయకులకు విన్నవించారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న నేస్తం పథకం అధికార పార్టీ కార్యకర్తలకు మరియు అరకొరగా మరి కొంత మందికి మాత్రమే అందుతోందని చేనేత వృత్తికి సంబంధించిన వివిధ రంగాలలో పనిచేస్తున్నటువంటి చేనేతకార్మికులకు కూడా నేతన్న నేస్తం వర్తింపచేసే విధంగా తెదేపాదిజనసేన ప్రభుత్వం చొరవ తీసుకోవాలని స్థానిక చేనేత కార్మికులు తెదేపా నాయకులను కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికులు ఒక్క ధర్మవరం పట్టణంలోనే దాదాపు 65 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని, నేతన్నలు నేసిన పట్టుచీరలకు సరైన గిట్టుబాటు ధర లభించక,పెట్టుబడి కోసం చేసిన అప్పులు సకాలంలో చెల్లించలేక ప్రభుత్వం ఆదుకోక ఆకలి చావులకు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చేనేత కార్మికుల ఆత్మహత్యలకు వైసీపీ ప్రభుత్వ అసమర్ధ విధానాలే కారణమన్నారు .గతంలో తెలుగుదేశం పార్టీ చేనేత కార్మికులకు ఎన్నో సంక్షేమం కార్యక్రమాలు అమలు చేసిందని అందులో భాగంగానే చేనేత కార్మికులకు రుణమాఫీ, ఆదరణ పథకం కింద చేనేతలకు పనిముట్లు అందించడం బీసీ కార్పొరేషన్ ద్వారా చేనేత కార్మికులకు విరివిగా రుణాలు అందజేసి ఆర్థికంగా చేనేత వ్యవస్థను ప్రోత్సహించడం, ముడి పట్టుపై సబ్సిడీ అందించడం తదితర కార్యక్రమాలన్నీ చేనేత కార్మికులకు చేయూతనిచ్చినవేనని కానీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతపై పథకాలన్నీ ఆటకెక్కించి చేనేత కార్మికులకు తీరని ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా చేనేత కార్మికులందరూ ఐకమత్యంగా కలిసి ఓడించాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. గత 40 ఏళ్లుగా టిడిపికి అండగా ఉన్న చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వచ్చేది తెలుగుదేశందిజనసేన తో కూడిన ఉమ్మడి ప్రభుత్వమేనని చేనేత కార్మికులను అక్కున చేర్చుకుని అండగా ఉంటామని పై పథకాలన్నీ పునరుద్ధరించి చేనేత కార్మికుల రుణం తీర్చుకుంటామని తెదేపా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, రాంపురం శీన, శీలా మూర్తి, అత్త రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞా వికాసం పరీక్షను సద్వినియోగం చేసుకోండి

**-ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి సమాఖ్య, ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్ష కు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామప్ప చౌదరి, నాయకులు రాజశేఖర్, రఘు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, యు టి ఎఫ్ ఆధ్వర్యంలో సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రతినిధులు రామప్ప చౌదరి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ మాట్లాడుతూ 10 విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ప్రతి ఏడాది ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. పరీక్ష ప్రశ్నాపత్రాలను ప్రముఖ విద్యావేత్త కె. ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ప్రజ్ఞా పరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుందని సూచించారు. తెలుగు సబ్జెక్టు 10 మార్కులకు, హిందీ 10 మార్కులు, ఇంగ్లీష్ 20 మార్కులు, గణితం 20 మార్కులు, భౌతిక శాస్త్రం 10 మార్కులు, జీవశాస్త్రం 10 మార్కులకు, సాంఘిక శాస్త్రం 20 మార్కులకు ప్రశ్నాపత్రం ఎంపిక ఉంటుందని గుర్తు చేశారు. ఫిబ్రవరి 10 తేదీన స్థానిక యస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లాస్థాయిలో టాప్ 10 ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రవేశ రుసుము రూ 30 లు చెల్లించాలని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో చదివే విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. 10 విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8179641653, 9704652037 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు హిరణ్య, నందు, నాయకులు సతీష్, శీను, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలను అణిచివేయలేరు

**- సిఐటియు ప్రధాన అయూబ్ ఖాన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా, చర్చలకు పిలవకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఉద్యమాలను అణిచి వేసే ప్రయత్నం చేయడం, పోలీసులతో ముందస్తుగా అరెస్టు చర్యలు దారుణమని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుభ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె సందర్భంగా మంత్రివర్గం ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు జీవో ల రూపంలో ఇవ్వనందున మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందర మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్మిక సంఘం పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ సమాచారాన్ని అందుకున్న ప్రభుత్వం పోలీసులను ఉసుగలుపుతో కార్మిక నాయకు లైన ఎం. బాబు, బి. ప్రసాదులను తెల్లవారుజామునే ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి, స్టేషన్కు తరలించడం దారుణమని తెలిపారు. ఇది దుర్మార్గమైన చర్య అని తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఈసారి కూడా జగన్‌ను గెలిపించుకుందాం..

**-మరిన్ని పథకాలు తెచ్చుకుందాం**
**- హర్షవర్ధన్ రెడ్డి**



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీ బుగ్గ రోడ్డు తదిత కాలనీలో మంగళవారం వైఎస్ఆర్సిపి తాడిపత్రి ఇంచార్జ్ ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పథకాల అందుతున్నాయి కదా కులం, మతం లేకుండా సాయం చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసి మరిన్ని పథకాలు వచ్చేలా చూద్దామని హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు తెలిపారు. ఏమైనా కాలనీలో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి తప్ప అలాంటి పరిష్కారం చేస్తామని హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు, బ్రహ్మానందరెడ్డి, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, డిప్పుల శంకర్, పామిశెట్టి నాగరాజుతో పాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కేసులో ఇద్దరు అరెస్ట్



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కుంట వీధులు బ్రాందీ షాపులు లేని సమయంలో తెల్లవారుజాము నుంచి అక్రమంగా అధిక రేట్లకు మద్యం అమ్ముతుండగా మంగళవారం సీఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది దాడి చేసి వారి వద్ద నుంచి 30 మద్యం బాటలో స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం తాడపత్రి కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రంగమ్మ(73) అనే వృద్ధురాలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. సీఐ నాగార్జున రెడ్డి, మృతురాలి బంధువుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల గ్రామంలో మంగళవారం రంగమ్మ అనే వృద్ధురాలు బట్టలు ఉతికి తన ఇంటి వద్ద ఉన్న రేకులు షెడ్డు కు గుడ్డలు ఆరవేస్తుండగా విద్యుత్తు రావడంతో రంగమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. కుమారుడు మస్తాన్ ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

# నేటి బస్సు యాత్రను విజయవంతం చేయండి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో బుధవారం టిడిపి తాడిపత్రి ఇంచార్జ్ జేసీ ప్రభాకర్ రెడ్డి తలపెట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలంటూ మంగళవారం మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఓం శాంతి కాలనీ నుంచి మెయిన్ బజార్ వరకు ఈ బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు తరలి రావాలంటూ పిలుపునిచ్చారు. అనంతరం చౌడేశ్వరి కళ్యాణ మండపంలో విందు ఉంటుందని ఆయన తెలిపారు.

# రాయలసీమ నీటి ప్రాజెక్టులకు సీఎం జగన్ తీవ్ర అన్యాయం

## – జలసాధన సమితి చర్చా వేదికలో వక్తలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ నీటి ప్రాజెక్టులకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తీవ్ర అన్యాయం చేశారని రాయలసీమ సమన్వయ వేదిక కన్వీనర్ బొజ్జ దశరథరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులు అభివృద్ధి అంశంపై మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో జరిగిన చర్చావేదికలో జలసాధన సమితి జిల్లా అధ్యక్షులు ఆర్. రామ్ కుమార్ అధ్యక్షతన చర్చ వేదిక నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాయలసీమ సమన్వయ వేదిక కన్వీనర్ బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ప్రాజెక్టు అన్నిటిని రద్దుచేసి రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని, చంద్రబాబు తెలుగుదేశం హయాంలో, హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగా తదితర ప్రాజెక్టులకు సంబంధించిన రిజర్వాయర్లు, కాలువలు ప్యాకేజీ పనులు , 365 జీవో ద్వారా రాయలసీమలో నూరు పనులను రద్దు చేయడం చాలా అన్యాయమని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాం



లో సాగునీటి రంగంలో 32 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయగా, అందులో కేవలం రాయలసీమకు 2500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. రాయలసీమలోని హంద్రీనీవా ,గాలేరు నగరి, తదితర ప్రాజెక్టులకు 50 వేల కోట్ల బడ్జెట్ అవసరమని ఈ ప్రాజెక్టులు అన్నిటిని రెండు సంవత్సరాలలో పూర్తిచేసి రాయలసీమలోని 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్, రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, బండి నారాయణ స్వామి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, హెచ్ఆర్ఎఫ్ చంద్రశేఖర్, ఓపిడిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, సహాయ కార్యదర్శి జిసి ప్రకాష్, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పెన్షనర్స్ సంగం అధ్యక్షులు జయరామప్ప, అఖిలభారత రైతు సంఘం నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి, అనంత హక్కుల పోరాట సంఘం రాహుల్ , ఏపీసిఎల్సి జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, పిడిఎస్ ఓ జిల్లా కార్యదర్శి అశోక్, రైతు కూలి సంఘం నాయకులు రైతు కూలి సంఘం నాయకులు, రాయలసీమ ఉద్యమకారులు, కర్నూలు రాయలసీమ ఉద్యమకారులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద సిఐటియు ధర్నా

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడానికి వెంటనే జీవోలు విడుదల చేయాలని మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో పాటు సిఐటియు నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్ వెంకటేష్, లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి తిరుపాల్, టి. యస్ వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవో ల రూపంలో రెండు రోజులలో ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అయితే నెల రోజులు జరుగుతున్న ఇంతవరకు జీవోలు ఇవ్వలేదని కార్మికులకు 21000 వేతనము ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ లు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు 24500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రా డ్యూటీ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ



అమలు చేయాలని కోరారు. గతంలో సమ్మె చేసినప్పుడు చర్చలు సం దర్భంగా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వెంటనే జీవోలు విడుదల చేస్తామని చెప్పారని కానీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కార్మికుల అందరిని పర్మనెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, అవసరమైతే మరొకసారి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈరోజు ధర్నా చేస్తామని ప్రభుత్వం ముందస్తుగా సిఐటియు ప్రధాన నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం ఖండిస్తున్నామన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఈ ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డి ఆర్ ఓ కొండయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు రామయ్య, గోవిందు, నాగార్జున, రామంజి, పెద్దన్న, వెంకటేశు, దొడ్డప్ప, ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు అనిల్, నాగరాజు, రమేష్, గణేష్, డ్రైనేజీ కార్మికులు నాగరాజు, పెద్దన్న, ధర్మవరం యూనియన్ నాయకులు ముకుంద, చెన్నకేశవులు, మడకశిర యూనియన్ నాయకులు బాలు, రామంజి, మల్లేష్, శివమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన అందిస్తున్న నాయకుడు జగనన్న

## – కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్ : సు పరిపాలన అందిస్తున్న నాయకు డు మన జగనన్న అని తాడిపత్రి పట్టణం పరిధిలోని 24 వ వార్డు నందు మంగళ వారం ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి తనయు డు కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుపుతూ ప్రజలకు సంక్షేమం-అభివృద్ధిని వారి ఇంటివద్దకే చేరవేస్తూ, సుపరిపాలన అందిస్తున్న నాయకులు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదే విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. .ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని వీరాంజనేయ పల్లి గ్రామంలో రంజిత్ కుమార్ 29 అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన నారాయణ కుమారుడు రంజిత్ కుమార్, అదే గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమించి ఆమె పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపన చెంది ఉరి వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే విషయంపై గతంలో పుట్టపర్తి రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం. అమ్మాయి కుటుంబ సభ్యులు ఇరువురి వివాహం కొరకు ఒప్పుకోకపోవడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఇటీవల నిర్మించిన నూతన భవనంలో ప్రతిరోజు నిద్రించేవాడని అదే క్రమంలో సోమవారం రాత్రి కొత్త ఇంటి వద్ద కు వెళ్లి పడుకున్నాడని వెళ్లాడు. ఉదయం పాత ఇంటి వద్దకి ఎంతసేపటికి రాకపోయేసరికి తండ్రి నారాయణ కుమారుని నిద్ర లేపుదామని వెళ్లగా, తలుపులు తట్టినా ఎంతసేపటికి తీయకపోవడం తో కిటికీలో గమనించగా అప్పటికే ఉరితాడుకు వేలాడుతున్నట్లు అగుపించగా వెంటనే స్థానికులు సహకారంతో తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే మృతి చెందడంతో పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఇనుప హుక్కుకు తాడుతో వురి వేసుకొన్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని రూరల్ ఎస్సై పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# జగన్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడు..

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సీఎం వైఎస్ జగన్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తూ పరిపాలన గాలికి వదిలేసారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమం లో భాగంగా 23వ రోజు అనంతపురం రూరల్ పంచాయితి నారా లోకేష్ కాలనీలో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలనీలో దాదాపు 250 కుటుంబాల వరకు నివసిస్తున్నారని కానీ ఇక్కడ వీరికి ఇళ్ల పట్టాలు కానీ మౌలిక సదుపాయాల కల్పన కానీ లేదని స్థానికులు అధికారులను పలుమార్లు కలిసి అడిగిన వారు వైకాపా నాయకుల రాజకీయ వత్తిల్లతో మీ కాలనీ పేరు నారా లోకేష్ కాలనీ అని ఉందని పేరు మారుస్తెనే మీకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తామని బెదిరిస్తున్నారని వాపోయారని.. జగన్ రెడ్డికి ప్రచారాల పిచ్చి పట్టుకుందని రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ఎక్కడ చూసినా తన ఫోటోలే,తన పేర్లే ఉండాలని ఒక నియంతల వ్యవహరిస్తున్నాడని ఏదేమైనా జనసేన టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టగానే స్థానిక కాలనీవాసులకు పట్టాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, టీడీపీ రూరల్ పంచాయతి ఇంచార్జ్ కేశవ,నాయకులు రమణ,వేణుగోపాల్ వీర మహిళలు కళ్యాణి,సుమలత,శైలజ,గురు లక్ష్మి,సారోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలపై 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

## – రైతు సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ బి గోపాల్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత జిల్లా కరువు రైతులను ఆధుకోవాలని ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ బి గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరువుతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన జిల్లా రైతులకు రూ. 2లక్షలు ప్రకటించి ఋణమాఫీమొత్తాన్ని ఓకేసారి ప్రకటించాలన్నారు. స్కేల్ అప్ పైనాన్స్ ప్రకారము పంటనష్ట పరిహారము, శాసనసభాబడ్జెట్ వేధికగా ప్రకటింటించాలన్నారు. జిల్లారైతులు చాలామంది పంటలు సాగుచేసి నష్టపోతున్నం దున ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, వారికుటుంబాలు వీదిన పడుతున్నాయన్నారు. శాసనసభ బడ్జెట్సమావేశాలలో డిమాండ్లను నేరవేర్చకుంటే ఈనెల 8న కలెక్టర్యాలయము దగ్గర మహధర్నాకు రైతులు రైతు కూలీలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆశావర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జే రాజారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. ఆశ వర్కర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి విధానం పై మండిపడ్డారు. ఆశాలపై అధికార వేధింపులు నియంత్రించి సంబంధం లేని పనులను ఆశలతో చేయించకూడదన్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా టీబి,లెప్రసీ బకాయిలు వెంటనే చెల్లించి ఆశలకు నాణ్యమైన యూనిఫామ్ లు అందించాలన్నారు. ఆశ వర్కర్లకు పని భారం ఎక్కువై అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఒకవైపు రాజకీయ వేధింపులు, మరోవైపు అధికారుల ఆన్లైన్ అప్లోడ్లు, రికార్డులు రాయడం, ఒకే పనిని రెండుసార్లు చేయవలసి వస్తోందని విరుచుకుపడ్డారు. నాణ్యతలేని సెల్ ఫోన్ల వల్ల నెట్వర్క్అందక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే సెలవులు మంజూరు చేసి వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు పాల్గొన్నారు.



# జనసేనలోకి వైసిపి, కాంగ్రెస్ సీనియర్ నాయకుల చేరిక

## – కండువాలు వేసి ఆహ్వానించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితులై అనంతపురం జిల్లాలో పలువురు జనసేన పార్టీలోకి చేరుతున్నారు. తాజాగా పుట్టపర్తి నియోజకవర్గం ఆమడగూరు మండలానికి చెందిన వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని రాంనగర్ కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ సీనియర్ నాయకులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తారని పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన వారిలో సీనియర్ నాయకులు కమ్మల నరేష్, కె.వి శివప్ప, డి మహేష్ రెడ్డి, రాజా, ఎం హరి, శ్రీకాంత్, హరి ప్రసాద్ సంపత్ తదితరులు ఉన్నారు.

# వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టించింది

## – బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలలో అన్ని వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ విమర్శించారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బిజెపి రాష్ట్ర జాతీయ కార్యదర్శి అండమాన్ నికోబార్ రాష్ట్ర ఇంచార్జ్ వై. సత్య కుమార్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం అబద్దాలనే అస్త్రంగా చేసుకొని పరిపాలన నడుపుతాందన్నారు. సంక్షేమ విషయంలో కూడా వారు చేస్తున్న ఆర్భాటాలు భోగస్ అని ప్రజలు గమనిస్తున్నారు, వారి అబద్ధాలు చెబుతూ చివరికి గవర్నర కూడా నిన్న అబద్ధాలు చెప్పించి గవర్నర్ వ్యవస్థనే బ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అన్ని వ్యవస్థలని భ్రష్టు పట్టించారు వారు చెబుతున్నది విద్య వ్యవస్థని అనేకమైన మార్పులు తెచ్చారని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్య వ్యవస్థ ఈ రాష్ట్రంలో నిర్వీర్యమైందని చెప్పడానికి కళాశాలలో గాని పాఠశాలలో గాని వస్తున్న ఫలితాలు చూస్తే మనకు అర్థమవుతాయన్నారు. అమ్మ ఒడి ఈ రాష్ట్రంలో 41లక్షల 31 వేల మంది అమ్మఒడి ఇస్తున్నారని వారు అధికారంగా చెపుతూ, మరోపక్క అమ్మఒడి 83 లక్షల మందికి లబ్ది చెందుతున్నారని చెప్తారు, అంటే ఇంటికి ఒకరికే అమ్మ ఒడి ఇస్తున్నప్పుడు మరి మిగతా 42 లక్షల మందికి ఒక్కొక్కరికి 15,000 రూపాయలు ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి.. తర్వాత నాడు నేడు కింద 7500 కోట్లు ఖర్చు పెట్టామని ఆర్భాటంగా ప్రకటించుకున్నారని కానీ ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంక ఆరోరోజుకి గణనీయంగా పడిపోయిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ ప్రజలు బిజెపి ని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్ , పార్లమెంట్ సంయోజక్ లలిత్ కుమార్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్ , కో కన్వీనర్ అంజిబాబు, మీడియా అధికార ప్రతినిధి సోమయ్య,హరీష్ రెడ్డి, యువమోర్చా నాయకులు అజేష్ యాదవ్, కార్యాలయం కార్యదర్శి నాగరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్ నాయక్, మేఘనాథ్ రమే గౌడ్, గణేష్, రవికుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సిద్ధం సభ పోస్టర్ల ఆవిష్కరణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఈనెల 11న రాప్తాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించనున్న సిద్ధం సభకు సంబంధించి పోస్టర్లను కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బుల్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్ ఆవిష్కరించారు. సిద్ధం సభకు ప్రజలు, వైసిపి నాయకులు , కార్యక ర్తలు విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. వైసిపి నాయకులు లోకేశ్వర్ రెడ్డి, ఫయాజ్, దాదా పీర్, సీ వీ కృష్ణమూర్తి, కొమ్ము విజయ భాస్కర్, వలి, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

తాడిపత్రి , మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని 7,8 వార్డులలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు ఓటు వేసి వైయస్ఆర్సీపీ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అలాగే వార్డులో అనారోగ్యంగా ఉన్న ఇద్దరు బాధితులకు 20 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లాఉప కార్యదర్శి ఏ మల్లిఖార్జున ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణిలు సోమవారం వజ్రకరూరులో వైద్యాధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. ఆశాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి విధానం పై మండిపడ్డారు. ఆశాలపై అధికార వేధింపులు నియంత్రించి సంబంధం లేని పనులను ఆశలతో చేయించకూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే సెలవులు మంజూరు చేసి వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందలక్ష్మి, మాధవి, ప్రభావతి, కళావతి, సుజాత శాంతమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలకు ఏర్పాట్లు

## – డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల కోసం ఈనెల 10వ తేదీలోపు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళ వారం గుత్తి మండలంలోని సేవాగడ్ లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా డిటిడబ్ల్యుఓ మాట్లాడుతూ గుత్తి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ సేవాగడ్ లో ఈనెల 13, 14, 15వ తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జయంతి మహోత్సవాలకు వచ్చే ముఖ్య అతిథులకు, ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు ఎదురుకా కుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ సభ్యులు కేశవనాయక్, జగన్నాథ రావు, రవీంద్ర నాయక్, సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మరియు టిటిడి బోర్డు సభ్యుడు అశ్వత్తనాయక్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్ డిఈలు, పోలీస్, ఫైర్, మెడికల్, అధికారులు పాల్గొన్నారు.

## సిద్ధం పోస్టర్లు ఆవిష్కరణ..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 11న రాప్తాడులో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొననున్న సిద్ధం భారీ సభ పోస్టర్లను మంగళవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి లక్షల కోట్ల రూపాయలు ఎలాంటి దళారులు లేకుండా నేరుగా ప్రజలకు జమ చేశారని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. టిడిపి గెలిపిస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, వాలంటరీ వ్యవస్థను తొలగిస్తారని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సంక్షేమ పథకాల అందించాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డినీ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. 11న సిద్ధం సభకు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం సలీమ్, ఏడిసిసిబి చైర్మన్ మానికింద లిఖిత, మాజీ చైర్మన్ బోయ వీరాంజనేయులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు మీసాల రంగన్న, హరీష్ యాదవ్, హెచ్. నదీమ్ అహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు బి ఎర్రిస్వామిరెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, ఆవుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, చిట్రా వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాపు మాధవరెడ్డి, నాగ శేషనంద రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎల్ ఎం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

లేపాక్షి మేజర్ న్యూస్ :–హిందూపురం నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాత్రికి విజయవాడకు వెళుతున్నామని లేపాక్షి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సదురుద్దీన్ ఖాన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అయితే హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అభ్యర్థించడం కోసం హిందూపురం నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు సీనియర్ నాయకుల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తాను అన్నారు. అయితే త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకోవడం కోసం విజయవాడ వెళ్తున్నట్టు తెలుపుతున్నాను. అయితే అధిష్టానం హిందూపురంలో ఏ సీనియర్ నాయకులు టికెట్ ఇచ్చిన అహర్నిశలు కష్టపడి పని చేస్తామని తెలుపుతున్నాను షర్మిలమ్మ రాకతో రాజన్న పాలన తెస్తామని. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుండి పార్టీ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.



## గంగాధర నెల్లూరులో

# 'రా! కదలిరా!!'





















## చంద్రబాబు పర్యటన దృశ్యమాలిక



# జిల్లా స్థాయి విన్నర్స్‌గా నిలిచిన క్రీడాకారులను అభినందించిన రఘువీరా



మడకశిర మేజర్ న్యూస్ : క్రికెట్ క్రీడల్లో అద్భుతంగా రాణించిజిలా స్థాయిలోవిన్నర్స్ గా రాణించిన క్రీడాకారులను రాజకీయ దురంధరుడు, సిడబ్ల్యుసి సభ్యులుడాక్టర్ నీలకంఠాపురం రఘువరన్ రెడ్డి అభినందనలతో ముంచెత్తారు.నేటి యువత చదువులోనే రాణిస్తూ క్రీడల్లో కూడా మాకు సరిసాటి ఎవరు అంటూ గ్రామాల క్రీడాకారులనుప్రోత్సహించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించి ఆడదాం ఆంధ్రా ద్వారా గ్రామీణ క్రీడాకారులను విలువలోకి తీయాలన్న కృతజ్ఞతలు రూపకల్పన చేసింది. ఈనేపతంలోనే ఇటీవల జరిగిన ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీల్లో మండల పరిధిలోని మణురు సచివాలయం కు చెందిన క్రికెట్ క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని హిందూపురం జట్టుతో తలపడగా జిల్లా స్థాయి విన్నరుగా నిలిచారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీల వరకు వెళ్లి క్రీడా పోటీల్లో విన్నర్ గా మనూరు విద్యార్థులు నిలవడం అభినందనీ యమని సి డబ్ల్యూ రఘువీర అభినందించారు. క్రీడా పోటీల్లో రన్నర్ గా నిలిచామని మనోవేదనకు గురికాకుండా మనో నిబ్బరంతో ముందుకు సాగాలని క్రీడల్లో గెలుపోటములు సహజమని రఘువీరా క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారుల సన్మాన సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భయపరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ గోడ పత్రికల ఆవిష్కరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నులిపురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతుల బారిన పడి వీటివల్ల శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె. టి రంగ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ నులిపురుగుల నివారణ గోడపత్రికలను వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి డాక్టర్ సర్దార్ వలి ఆవిష్కరించారు. డాక్టర్ మాట్లాడుతూ ఒక ఏడాది నుండి 19 ఏళ్ల వయసున్న పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు వేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని చెప్పారు. అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నులి పురుగుల వలన కలిగే అనర్థాలను తెలియజేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు పంపే విధంగా ఆశాలు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు బి. నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా... ముఖ్యమంత్రి జగన్ పాలన

**- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి - సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.25లక్షల పంచాయతీ నిధులు మంజూరు**

**- పట్టణంలో గాంధీ బజార్, లాల్ స్వామి మందిరం వద్ద భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభం..**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రం లో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని గాంధీ బజార్, లాల్ స్వామి మందిరం ప్రాంతాల్లో రూ.25 లక్షల పంచాయతీ నిధులతో నిర్మించ తలపెట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే భూమి పూజలు నిర్వహించి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ , మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ తో కలిసి మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి అక్కడున్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ఎన్నో ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమంతోనే ఆగిపోకుండా రాష్ట్రంలో రూ లక్షల కోట్లు వెచ్చించి సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారని గుర్తు చేశారు. అర్హతే ప్రామాణికంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వ లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతా లకు జమ చేస్తున్నారని చెప్పారు. రహదారుల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచేందుకు తమ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిబద్ధతగా పనిచేస్తున్నారని కొనియాడారు. పట్టణములో అవసరమైన అన్ని వార్డుల్లో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు పంచాయితీ, మండల పరిషత్ నిధులతో పాటు గడపగడపకు కార్యక్రమం ద్వారా అదనపు నిధులు తో కలిసి రూ.10కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జె ఈ ఈ మధుసూదన్ రావ్,పార్టీ పంచాయ తీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, పంచాయతీ వార్డు సభ్యులు ఓబులమ్మ, పద్మావతి, శర్మాస్, రేణుక, వాసుదేవుడు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, ఆటో శీనా, రఫీ, బి. మల్లికార్జున, గురికాల ఓబులేసు, కామర్తి ఎర్రి స్వామి, బీరే శివ,శర్మాస్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, జి. కె ఎస్ సుబ్బులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం పార్లమెంట్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో

# గిరిజన గ్రామాల్లో పర్యటన..

**- గిరిజనులంతా కలిసికట్టుగా ఉండాలి - ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం పాలెం గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురము రామ్ నగర్ లోని పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశం ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్ రమేష్ నాయక్ మరియు ప్రధాన కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఈ జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పుడి నుండి ఎస్టీలకు అమలవుతున్న పథకాలు పూర్తిగా రద్దు చేసి, గిరిజనుల అభ్యున్నతిని తుంగలో తొక్కారని సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రెడ్ బటన్ నొక్కి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఉన్నత ఉద్యోగాల శిక్షణ కోసం తీసుకొచ్చిన్న ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, నైపుణ్య శిక్షణాభివృద్ధి పథకం, గిరిపుత్రిక కళ్యాణ పథకం, 60% కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇచ్చే ట్రైకార్ లోన్లు లాంటి పథకాలను పూర్తిగా రద్దు చేసారు. భూమి లేని గిరిజనులకి ప్రభుత్వమే కొనుగోలు చేసి గిరిజనులకి ఇచ్చేవారు ఈ స్కీం కూడా రద్దు చేశారు. టిడిపి ప్రభుత్వంలో ఇంటి నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయలు ఇచ్చేవారు వైఎస్ఆర్ ప్రభుత్వం ఏ ఒక్క గిరిజనుల గ్రామాలలో ఇల్లు లేని గిరిజనులకి ఒక్క ఇంటి నిర్మాణము చేయలేదు, బిఎఎస్ స్కీము ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 17వేల విద్యార్థులు ప్రవేట్ స్కూల్లో విద్యను అభ్యసించేవారు ఆ స్కీమును కూడా రద్దు చేసి విద్యార్థులకు రోడ్ల పాలు చేశాడు. గిరిజన గ్రామాల్లో సిసి రోడ్డు, కమ్యూనిటీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు ఈ ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్టీలకు అందకుండా పూర్తిగా దారి మళ్ళించారు. ఈ ప్రభుత్వంలో ఎస్టీల పైన దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది గురి చేస్తున్నారు. ఈ ఐదు సంవత్సరాలలో ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఇంతవరకు భర్తీ చేయలేదు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడమైనది. ఏకలవ్య జయంతి వేడుకలు ప్రభుత్వ ఖర్చులతో జరిపించాలి. గురు కులాలలో చదివే విద్యార్థులకు భోజన వసతులు, ఉపాధ్యాయ కొరత మరియు కనీస అవసరాలు తీర్చడం లేదు విద్యార్థుల జీవితాలు ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇలా ఎన్నో రకాలుగా మన అభివృద్ధికి నోచుకోని ఈ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రతి గ్రామాలలో ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో పర్యటించి జగన్ చేస్తున్న అరాచకాలను గిరిజనులకి వివరించి ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కి కృషి చేయాలని ఈ జగన్ ప్రభుత్వానికి గిరిజనులు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే 2024 లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే మనం మన జాతి కోసం పోరాడి మంచి పని చేసే వాళ్ళమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ రమేష్ నాయక్ ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు, శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శి, అనిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామాంజనేయులు కార్యనిర్వాహక కార్యదర్శి, రాజేష్ పార్లమెంట్ కార్యదర్శి, నియోజకవర్గ అధ్యక్షులు మనోహర్, హనుమాన్ నాయక్, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు గంపన్న, రామస్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంజి, సురేష్, శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ ఆనిమేటర్ అంజి, నాగేంద్ర, మాజీ సర్పంచ్లు, గిరిజన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.